**విలేఖరులు కావలెను**

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 247 | ఆదివారం, ఏప్రిల్ 6, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం

### కావాలనే ఫేక్ వీడియోల సృష్టి

### అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ

### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్5 : హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ

(మిగతా 2వ పేజీలో)



## జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

### ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు

అమరావతి, ఏప్రిల్5 : సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం

(మిగతా 2వ పేజీలో)



## టీటీడీ చైర్మన్‌కు కేంద్ర మంత్రి సంజయ్ లేఖ

కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం యుద్ధప్రాతిపదికన చేయించాలంటూ లేఖ

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు

పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



## అభివృద్ధిని కాంక్షించేవారు బీజేపీకి ఓటేయ్యండి

ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

ఎంఐఎంను పెంచి పోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి





## చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

### బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు

### ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం

### రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్

గజ్వేల్,ఏప్రిల్5 : తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి

(మిగతా 2వ పేజీలో)

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

### కాథలిక్ చర్చిల ఆస్తిపై ఆర్ఎస్ఎస్ కన్ను

### సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 5 : వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు

(మిగతా 2వ పేజీలో)



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

### మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

న్యూఢిల్లీ,ఏప్రిల్5 : శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్

(మిగతా 2వ పేజీలో)

# అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

## ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కోడతాం ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్5: తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి



వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పరిశ్రమ స్థాపనకు ప్రోత్సాహం

## పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
## పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్5: రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్స హిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుం కాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పె ట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎం ఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీ రాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసె సింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సా హకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర




పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# డిసెంబర్‌లోగా 50 టీఎంసీల నిల్వ!

### ఆలోగా 'పాలమూరు'తొలి విడత పనులు పూర్తి చేయాలి
### సమీక్షలో మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

హైదరాబాద్: పాలమూరు%-%రంగారెడ్డి ఎతిపోతల పథకం తొలి దశను ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టులో భాగమైన నార్లాపూర్ (6.40 టీఎంసీలు), ఏదుల (6.55 టీఎంసీలు), వట్టెం (16.7 టీఎంసీలు), కరివేన (19 టీఎంసీ లు) రిజర్వాయర్‌ల పనులు పూర్తి చేసి డిసెంబర్ నాటికి 50 టీఎంసీల కృష్ణా జలాలను నిల్వ చేసుకునేందుకు సర్వం సిద్ధం చేయా లని ఆదేశించారు. ప్యాకేజీ-3 కింద నార్లాపూర్-ఏదుల రిజర్వాయర్ల మధ్య కాల్వల పనులను తక్షణమే ప్రారంభించి అక్టోబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖపై శనివారం ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రియదర్శిని జూరాల జలాశయంలో పూడిక‌ను తొలగించి నిల్వ సామర్థ్యాన్ని 12 టీఎంసీలకు పునరుద్ధరించాలని ఆదేశించారు. 'శ్రీరామనవమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలంలో పర్యటించనున్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం-సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు అంచనా వ్యయం సవరణకు పరిపాలనాపర అనుమతులతో తక్షణమే జీవో జారీ చేయండి'అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్షలో ఆదేశించారు. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలిపేందుకు అధికారులు ప్రయత్నించగా, ఆయన స్పందించలేదు. సెక్రటరీ ఫోన్ ఎత్తడం లేదని అధికారులు చెప్పగా.. సెక్రటరీ ఇంటికి వెళ్లి ఫైల్‌పై సంతకం చేయించి ఈ రోజే జీవో ఇవ్వాలని ఉత్తమ్ ఆదేశించినట్టు తెలిసింది. శనివారం సెలవు కావడంతో సమావేశానికి సెక్రటరీ రాలేకపోయారని సమాచారం. భద్రాచలం పర్యటనలో సీతారామ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ సమీక్ష చేసే అవకాశం ఉంది. ఇన్‌లెట్‌వైపు నుంచే బ్లాస్టింగ్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ఇన్‌లెట్‌వైపు నుంచి మాత్రమే డ్రిల్లింగ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలకు అనుమతిస్తామని, మన్నెవారిపల్లి (అచ్చంపేట) వద్ద ఉన్న అవుట్‌లెట్ వైపు నుంచి ఎట్టి పరిస్థితిలో అనుమతించబోమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు-గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు-సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

## గచ్చీబౌలి భూమలుపై దుష్ప్రచారం

ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు.

## టీటీడీ చైర్మన్‌కు బండిసంజయ్ లేఖ

కరీంనగర్, ఏప్రిల్5: కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అదే ఏడాది మే 31న కరీంనగర్‌లోని 10 ఎకరాల స్థలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ కూడా జరిగిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.



## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.





## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, కారంపూడి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహాయంతో శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కి ఈ వారం దాతలుగా ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, శిరిగిరి మణికంఠ ధర్మపత్ని మనీషా, కొర్రపాటి మురళి ధర్మపత్ని రాజ్యం, గుండా ప్రసాద్ రావు ధర్మపత్ని పార్వతి, బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని పద్మావతి, కీ"శే"కొత్త ఆదినారాయణ ధర్మపత్ని సైదమ్మ వీరందరూ కలిసి 300 మందికి అన్న ప్రసాద్ భోజనాల పంపిణీ నిర్వహించడం జరిగినది. అన్నప్రసాద నారాయణ సేవ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, భవిరిశెట్టి గురవయ్య,అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి ,భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, సూరే ధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, యక్కల రమాదేవి, ఊటుకూరి వెంకాయమ్మ, బచ్చు నాగమణి, కొత్తమాసు అరుణ, బొగ్గవరపు పార్వతి, భాను తేజ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.





## సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ కు సదా రుణపడి ఉంటాం.

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, వెల్దుర్తి.భారత దేశ మాజీ ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు...డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి స్వర్గీయ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మహనీయులను స్మరించుకుంటూ, వారి మార్గాలను అనుసరిస్తే సామాజిక వ్యవస్థ ఏంతో బలోపేతమవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అప్కాస్ నుంచి తొలగించవద్దు

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఏప్రిల్5

డాక్టర్. పి. నారాయణ మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి వినతి పత్రాలపై సంతకాల సేకరణ కార్యక్రమం. ఆప్కా స్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఉప సంఘం ఏర్పాటు చేస్తూ ఈనెల మూడో తేది జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మా నించినట్టు మీడియాలోనూ, పత్రికల్లోనూ, వార్తలు వచ్చాయి.జివిఎంసి కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ కార్మికులైన మమ్మల్నిఆప్కాస్ నుండి తొలగించి ప్రైవేటు ఏజెన్సీలకు, అప్పగించవద్దని మా సేవలకు గుర్తింపుగా పారిశుధ్యం, వాటర్ సప్లై ఇంజనీరింగ్ కార్మికులను, పర్మినెంట్ చెయ్యాలని స్థానిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో డే అండ్ నైట్, ప్యాకేజీ, %ఒ% మలేరియా సెక్షన్, 85,86, 88వ వార్డు పారిశుధ్యం కార్మికులు సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం, డాక్టర్. పి. నారాయణ మున్సిపల్ మంత్రి దగ్గరకు వెళ్తున్నాం అని తెలియజేశారు. జోన్ కమిటీ గొలగాని అప్పారావు జనరల్ సెక్రెటరీ. పద్మ, దివ్య, అరుణ, సత్యవతి, నక్క నాగరాజు, వెంకటలక్ష్మి, సూర్యకాంతం, నడిపల్లి రాజు, కొండల రావు , తదితరులు

# కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మరియు మోడీ ఆర్థిక దుష్ట పాలనపై మరియు మతోన్మాద విధానాలు విడనాడాలి

### ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలకు సిద్ధం కండి : సిపిఐ నాయకులు పిలుపు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, నర్సరావుపేట.దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 14వరోజు ప్రచార ఆందోళన కార్యక్రమాలు భాగంగా నరసరావుపేట పట్టణంలోని 34వ వార్డు బీసీ కాలనీ సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుభారాలు మోపుతూ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది




ప్రజలు, రైతులు, కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న సైదా, అంజి శ్రీను, కాళీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ బకాసురుల నుండి బస్సు షెల్టర్లు కాపాడండి అయ్యా.

**చెరువులను. కుంటలను. వాగులును. వంకలను. దేవాలయాలను. ప్రజలు ప్రయాణించే బస్టాండ్లను కూడా భూ కబ్జాదారులు కబ్జా చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ.**

అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ ఏప్రిల్ 5 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మండల పరిధిలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ మాట్లాడుతూమండల పరిధిలోని పెద్ద ఓరంపాడు రెవెన్యూ లో ఉన్న సర్వే నంబర్ 976 గల భూమిలో పక్కదారిన చెరువులోనికి వర్షపు నీరు అడవుల నుంచి పెద్ద కాలువలను ప్రభుత్వ అధికారులు ఎప్పటి నుండో తయారుచేసి రాళ్లచెరువు పల్లి చెరువులోనికి వర్షపు నీరు వచ్చేందుకు ఏర్పాటు చేశారుఇప్పుడు కాకర్ల వారి పల్లి గ్రామానికి చెందిన రాజకీయ నాయకుడు చంగయ్య నాయుడు చెరువులో నికి వస్తున్న నీటిని రానివ్వకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆ పొలంలో కి వెళ్లేందుకు పెద్ద కాలువను పూడ్చి వారు కబ్జా చేసిన పొలములేకి వెళ్లేందుకు దారి తయారు చేసి కాలువ పూర్చడంతో ఇప్పుడు చెరువు కింద ఉన్నటువంటి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు రైతులకు ద్రోహం చేస్తున్నటువంటి చెంగయ్య నాయుడు పై రెవెన్యూ వారు











వెంటనే చట్టపరమైన చర్య తీసుకొని చెరువులోకి అడవి నీళ్లు పోయేదానికి కాలువ తీసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు మంగంపేట నుండి చిట్వేల్ కి బస్సు పోయే రోడ్డు పక్కన బస్టాండ్ ఉన్నది బొమ్మ వారం రెవెన్యూ సర్వేనంబర్ 45 లో ఉన్న బస్టాండ్లను కూడా మంగళంపల్లికి సంబంధించిన ఒక రాజకీయ నాయకుడు కబ్జా చేశాడని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా రెవెన్యూ యంత్రాంగానికి తెలపగా రెవెన్యూ వారు వచ్చి సర్వే చేసి బస్టాండ్ ఉండేది ప్రభుత్వం ల్యాండ్ అని హద్దులు చూపెట్టి హద్దులకు సంబంధించిన సదరు భూములు రాళ్లను నాటి వచ్చినా కూడా రెవెన్యూ వారిని లెక్కచేయకుండా మరుసటి రోజు కబ్జాదారుడు సదరు భూముల్లో రాత్రికి రాత్రి ముళ్ళ తంతి తీసి పూర్తిగా బస్టాండ్ ను కబ్జా చేసి పంట పెట్టాడని అన్నారు రెవెన్యూ యంత్రాంగానికి ఎన్నోసార్లు సిపిఐ పార్టీగా తెలిపిన కూడా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకున్న పాపాను పోలేదని అన్నారు ఇప్పుడు మండల పరిధిలో ఎన్నో భూ సమస్యలు కొట్టుమిట్టాడుతున్న కూడా ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం అవలేదని అన్నారు ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం వెంటనే స్పందించి బస్టాండ్ ను కబ్జా చేసిన వారిపైన. రాళ్లచెరువు పల్లి చెరువు లోకి నీళ్లు వస్తున్నా కాలువను పూడ్చిన భూ భూకబ్జాదారుడు పై వెంటనే కొరడా దులిపి వాళ్లపై కేసులను నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వం భూములు రెవెన్యూ స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా మేము డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిక చేస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ కార్యవర్గ సభ్యులు

## శాంతియుతంగా శ్రీరామనవమి జయంతులుని జరుపుకోవాలి.... జిల్లా ఏస్పీ విద్యాసాగర్ నాయుడు.

**ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన.... జిల్లా ఏస్పీ విద్యాసాగర్ నాయుడు.**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 5 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రాయచోటి ఏస్పీ కార్యాలయం లో నేడు శనివారం జిల్లా ఏస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియా తో మాట్లాడుతు.... శ్రీరాముని ఆదర్శాలను స్మరించుకుంటు, ధర్మం, న్యాయం, ప్రేమ, కరుణ ఆయన జీవితంలోని ముఖ్యమైన అంశాలని వీటిని మన జీవితాల్లోప్రతి ఒక వ్యక్తి ఆచరించాలన్నారు. అలాగే ప్రజలందరు శాంతియుతంగా, సంతోషంగా, శ్రీరామనవమి పండుగ మరియు జయంతులను జరుపుకోవాలని, జయంతులలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ పోలీసులకు సహకరించాలని, "మీ భద్రత మాకు ముఖ్యం" కాబట్టి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.మీ పరిధిలో మీరు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించినా స్థానిక పోలీస్ స్టేషన్లో తప్పకుండా అనుమతి తీసుకోవాలన్నారు. ఇది మీ భద్రతకు, అలాగే ఆ ప్రాంతంలోని ప్రజలందరి భద్రతకు చాలా ముఖ్యం. మీరు అనుమతి తీసుకోవడం ద్వారా పోలీసులు ఆ కార్యక్రమం గురించి తెలుసుకుంటారని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారని, తద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించగలుగుతారని, కాబట్టి ఏదైనా కార్యక్రమం నిర్వహించేముందు పోలీసుల అనుమతి తీసుకోవడం బాధ్యతాయుతమైన పౌరులుగా మీ కర్తవ్యమన్నారు... పండుగ మరియు జయంతులలో " డీజే " లాంటి కార్యక్రమాలను నిర్వహించరాదని, సాంప్రదాయ పద్ధతిలో పండుగ జరుపుకోవాలని, మైనర్లకు బైకులు ఇచ్చిన



తల్లిదండ్రులు సంరక్షకుల పై కేసులు నమోదు చేయాలని, ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తు, సైలెన్సర్లు తీసివేసి బైకులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, జిల్లా ఎస్పీ మండల పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

### పాల్గొన్న వాంకడావత్ కోట నాయక్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, నర్సరావుపేట.

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు , సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రావు 117వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది .దీనిని ప్రభుత్వపరంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రజాసంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, విద్యార్థులతో స్థానిక పాత హాస్పిటల్ దగ్గర జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూల మాలలు వేసి ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ కి చేరుకోవడం జరిగింది, తదనంతరం కలెక్టర్ ఆఫీస్ లో సభ నిర్వహించడం జరిగింది . ఈ సభలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకడావత్ కోట నాయక్, ఎస్టీ సెల్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జగ్జీవన్ రామ్ ని ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.



## తిరుమలదేవిపేట గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై ఎక్సైంజ్ వారు దాడులు

జనసముద్రం న్యూస్ చింతలపూడి 5

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవ) ,ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో టి .నర్సాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా అబ్బదాసరి సత్యనారాయణ, అను వ్యక్తి వద్ద నుండి రెండు ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, (500) గ్రాములు ఈస్ట్ , (250) గ్రాములు అమోనియా ను స్వాధీన పరచుకొని ,తనకు బెల్లం సరఫరా చేసిన వ్యక్తి మధ్యన్నపువారిగూడెం గ్రామము లో సుబ్బారావు జనరల్ స్టోర్స్ దుకాణము యజమాని అయిన కాకి సుబ్బారావు వద్ద నుండి (110) కేజీలు బెల్లం ను స్వాధీన పరచుకొని , అతనిని కూడా అదుపులోకి తీసుకొని , వారి ఇద్దరి పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు

# దేశం గర్వించదగ్గ మహనీయుడు జగ్జీవన్ రామ్

**బాబూజీ జీవితం ఆదర్శప్రాయం జిల్లా ఎస్పీ**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 05:– ప్రజలచే 'బాబూజీ' అని పిలిపించుకున్న జగ్జీవన్ రామ్ దేశం గర్వించదగ్గ మహనీయుడని జిల్లా ఎస్పీ వి రత్న కొనియాడారు.గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా ఆయన సేవలు మరువలేనివని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి యొక్క ప్రారంభం ఏదైనా కావచ్చు సమాజానికి దేశానికి ఉపయోగించినప్పుడే గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారని,అందుకు జగ్జీవన్ రామ్ జీవిత నేపథ్యమే తార్కాణమన్నారు. బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చాంద్వా గ్రామంలో 1908 జన్మించారని, జాతీయ,రాజకీయ నాయకుడిగా గొప్ప సంఘసంస్కర్తగా ఎన్నో రకాల విలువలతో కూడిన గొప్ప వ్యక్తి అన్నారు.ఆయన చిన్నప్పుడు ఎదుర్కొన్న కష్టాలు జీవితంలో ఎన్నో మార్పులుతీసుకొచ్చాయన్నారు.దళితుల సంక్షేమ కోసం అనేక పోరాటాలు చేశారన్నారు.




ఇలాంటి గొప్ప వ్యక్తులు జీవితాలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు,ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు,ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి,ఆర్ ఐ లు మహేష్,వలి,ఆర్ఎస్ ఐ లు వీరన్న,వెంకటేశ్వర్లు,ప్రసాద్ ఏ ఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే 107 108 జీవోలను రద్దు చేయాలి

**రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం**

**శ్రీ సత్యసాయి జిల్లా లో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి**

**యువగలం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ**

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 05:–రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శనివారం ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఇచ్చినటువంటి హామీలో భాగంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు,వైసీపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేసే పద్ధతులలో జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలు చదివే వారికి మాత్రమే ఫీజు రీయంబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో పీజీ చేసే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వర్తించదని జీవో నెంబర్ 77 తీసుకోవడం జరిగిందన్నారు,తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులతో కిటకిటలాడుతున్న యూనివర్సిటీలలో రాష్ట్రవ్యాప్తంగా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల యూనివర్సిటీలో విద్యార్థులు లేనటువంటి దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలో బాగుపరచాలంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కామన్ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దుచేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష హ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.వైద్య విద్యను పేదలకు దూరం చేసే విధంగా జీవో




నెంబర్ 107 108 తీసుకువచ్చి వైద్య విద్యను కోట్ల రూపాయలకు అమ్ముతుండడంతో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తూ ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్యను అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు,తక్షణమే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలి అన్నారు. అలాగే శిధిలావస్థలో ఇప్పుడు ఉన్న హాస్టల్ ను సెలవులు కాలంలో మరమ్మత్తుల పనులు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకరం చుడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి,జిల్లా కార్యవర్గ సభ్యులు బన్నీ, హర్షవర్ధన్ నాయక్,నంద కిషోర్,వంశి నాయక్, అభిషేక్,వెంకటేష్,కార్తీక్, నరేంద్ర,నవీన్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాల విద్యార్థులకు చెప్పులు బహుకరించిన పైలట్ ట్రైనింగ్ సెంటర్ ఫ్లైటెక్ డైరెక్టర్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, నాగార్జున సాగర్. నాగార్జున సాగర్ నందు గల పైలట్ ట్రైనింగ్ సెంటర్ ఫ్లైటెక్ డైరెక్టర్ మమత, వారి సిబ్బంది శనివారం స్థానిక బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులందరికీ వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెప్పులు బహు కరించటమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా జరిగిన డా" బాబు జగ్జీవన్ రామ్ జయంతి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, మాచర్ల. మాచర్ల పట్టణం లో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు భారత మాజీ ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనల మేరకు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,కొమెర అనంతరాములు,బండ్ల బ్రహ్మం, మాచర్ల వాసు,మంజుల వెంకటేశ్వర్లు, కొమెర శ్రీను,మాచర్ల బాబు,కంభంపాటి దానం బాబు, షేక్ జానీ,ఉప్పుతొళ్ళ దుర్గారావు,కొమెర సాంబ,అడవి రాముడు, తిరుమల కొండ జమలయ్య,వేముల బాలస్వామి,కమలాకర్ ,ఎర్రసాని నాగేశ్వరావు, గెల్లిపోగు కళ్యాణ్, ఎర్రసాని కుమార్ , ఎలకపాటి జాను, పాతకోటి ఆనంద్, బొల్లేద్దుల సాయి కలిసి డా" బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర గౌరవ ప్రథంగా పూల మాల వేయటం జరిగింది.



## మద్దిరేవులలో ఉపాధి పనుల తనిఖీ చేసిన పిడి వెంకటరత్నం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5 లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించిన పిడి వెంకటరత్నం హాజరైన కూలీలతో మాట్లాడుతూ రోజు పనులు హాజరై పనులు చేసుకోవాలని ఇంకా ఎవరికైనా కార్డు లేకుంటే కార్డులు చేయించుకోవాలని ఇంకా ఎక్కువమంది ఉపాధి పొందాలని ఇప్పుడు కూడా 80 మంది వరకు చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఇంకా ఎవరైనా రైతులు వారి పొలాల్లో ఇంకుడు గుంతలు చేయించుకోవడం కానీ, అలాగే గట్లు నిర్మించుకోవడం కానీ ఎవరైనా ఉంటే అలాంటివారు అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు అలాగే ప్రతి ఊరికి పశువుల నీటి తొట్టెలను నిర్మించుకోవడానికి ఉపాధి పథకం కింద చేసుకోవచ్చని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో పిడి వెంకటరత్నంతోపాటు ఏపీవో ఢిల్లీ బాబు టీఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు బూడిది గుంటపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాదు ఊరి ఉపాధి కూలీలు పాల్గొన్నారు



## బడుగు మహేష్ మృతదేహానికి నివాళులర్పించిన యనమల మదనమోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5 లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరిరాజు గారిపల్లి డీలర్ బడుగు రామయ్య కుమారుడు బడుగు మహేష్ 34 సంవత్సరాలు శనివారం ఉదయం బ్రెయిన్ స్ట్రోక్ క్ తో మృతి చెందిన విషయం తెలుసుకొని లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ బడుగు ముహేష్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులును పరామర్శించి, అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు వారి కుటుంబ సభ్యులు అండగా ఉంటామని తెలియజేశారు మదనమోహన్ తో పాటు మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య దేవా, పాపయ్య, సిద్ధక వెంకటరామిరెడ్డి, రవిశంకర్, కావలి ఆంజనేయులు, కట్టమీద ఆంజనేయులు, వెంకటరమణ, హేమంత్, కస్తూరిరాజు గారి పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




## లింగపాలెం మండలం ములగలంపాడు గ్రామంలో డాక్టర్ .బాబు జగజీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 5 గ్రామ పెద్దలు యువకులు వేదికను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి యువ నాయకులు ఇరుగంటి దినేష్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ భారతదేం గర్వించదగిన వ్యక్తిని ఆయన స్ఫూర్తిగా తీసుకొని మన చింతలపూడి శాసనసభ్యులు సో%శీ%ఘరోషన్ కుమార్ లాంటివారు రాజకీయంగాను స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి మండల రైతు అధ్యక్షులు బొల్లిన పుల్లారావు, సరిపల్లి పెద్దిరాజు జర్నలిస్ట్ దళిత నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు డోల వెంకటేశ్వరరావు కు దిశలు వద్దు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ వేదికలో కాగితం ప్రసాదు, పంది హరికృష్ణ , ప్రసాదు, కృష్ణ, తాళ్లూరి రవి ,రాజేష్ ,జయరాజు, రాజకుమార్, యేసు పదం, నాగేష్ ,సత్యం ,బులా వెంకటేశు, నాగరాజు కుప్పల కృష్ణ గ్రామ పెద్దలు యువకులు పిల్లలు పాల్గొన్నారు.



## పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినందుకు కృతజ్ఞతలు.

**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివ చరణ్..**

దామరచర్ల మండలం.ఏప్రిల్ 5.(జనసముద్రం న్యూస్):కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం పవర్ ప్లాంట్ నిర్వాసితులకు 112 ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివచరణ్ అన్నారు.నియామక పత్రాలు అందజేసినందుకుగాను భూనిర్వాసితుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు,అనంతరం సోషల్ మీడియా కోఆర్డినేటర్ శివచరణ్ మాట్లాడుతూ 2015లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మి భూములు ఇల్లులు ఇవ్వడం జరిగిందని 2023 దాకా కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూనిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకి మరియు కార్యకర్తలకు కాంట్రాక్టులు ఇప్పించుకున్నారని భూములు ఇల్లు ఇచ్చిన వారికి న్యాయం చేయలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే న్యాయం జరుగుతుందని ఎన్నికల సమయంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని మిగతా స్థానిక నిరుద్యోగులకు మరియు భూనిర్వాసితులకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ - చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్

లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 05117వ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం లింగపాలెం, ధర్మాజీగూడెం గ్రామాలలో ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పాల్గొని జగజ్జీవన్ రామ్ , బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ దేశానికి తొలి మాజీ ఉప ప్రధానిగా చేసిన ఘనత జగజ్జీవన్ రామ్ కి దక్కిందని అలాగే ఆయన చేసినటువంటి పదవులు ఎన్నో ఉన్నాయని, ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు రెండు కళ్ళు లాంటివారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతి రావు, మొరంపూడి రంగారావు, కుర్ర సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, చల్లా నాగబాబు, మొరంపూడి వరప్రసాద్, గజ్జా వెంకటేశ్వరరావు, చెరువుగట్టు రామ్మోహన్రావు, అసలేటి అజయ్, పంతం ప్రసాద్, పొదిలి శౌరి, దువ్వూరి బాబురావు, కూటమి నాయకులు కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## పామిడిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేష్**

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5 ( పామిడి)బీహార్‌కు చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు మరియు నిరంతరం పేద,బడుగు, బలహీన వర్గాల కోసం పరితపించిన మహోన్నతుడు, ఉన్నత వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకుడు: ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి 1935లో సమానత్వం సాధించడానికి అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు మరియు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు, ఆ తర్వాత ఆయన గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు.1946లో, ఆయన జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో, కార్మిక మంత్రిగా భారతదేశపు మొదటి మంత్రివర్గంలో అతి పిన్న వయస్కుడైన మంత్రి అయ్యాడు మరియు భారత రాజ్యాంగ సభలో సభ్యుడిగా కూడా పనిచేశాడు, అక్కడ ఆయన సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. భారత జాతీయ కాంగ్రెస్ ఐఎన్సి సభ్యుడిగా తదుపరి 30 సంవత్సరాలు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశాడు. ముఖ్యంగా, బంగ్లాదేశ్ ఏర్పడటానికి దారితీసిన 1971 ఇండో-పాక్ యుద్ధంలో ఆయన భారతదేశ రక్షణ మంత్రిగా ఉన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన రెండు పదవీకాలాలలో భారతదేశంలో హరిత విప్లవం మరియు భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి ఆయన చేసిన కృషి ఇప్పటికీ గుర్తుండిపోతుంది, ముఖ్యంగా 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని అధిగమించడానికి అదనపు శాఖను కలిగి ఉండమని ఆయనను కోరారు.అత్యవసర పరిస్థితి తర్వాత 1977లో కాంగ్రెస్‌ను విడిచిపెట్టి, తన కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీతో పాటు జనతా పార్టీ కూటమిలో చేరారు. తరువాత ఆయన భారత ఉప ప్రధానమంత్రిగా (1977%-%79) పనిచేశారు. తరువాత 1981లో, ఆయన కాంగ్రెస్ (జె)ను స్థాపించారని కొనియాడారు.



## నెహ్రూ నగర్ నందు టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగినది టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమోదు కార్యక్రమం లో భాగంగా 100 రూపాయలకే ఐదు లక్షల ప్రమాద బీమాను కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి కొండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్ సూచనల మేరకు కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు ఘంటా సుదర్శన్,కిషోర్, రామకృష్ణయ్య, జానకి ఆంజనేయులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు



## నల్లమాడలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని వేడుకలు

నల్లమాడ,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 05:-

సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం నల్లమాడ మండల కేంద్రమైన స్వాతి క్లినిక్ యందు డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,ఎస్ కేశవరెడ్డి,పాల అంజనమ్మ, ఆదిమూలం మురళి,కే శ్రీనివాసులు,ఎన్ నరసింహులు, ఎన్ గంగన్న, ఆటో మహబూబ్ బాషా,తదితరులు పాల్గొన్నారు.




## హోప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మదనపల్లి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ సెరోమెనీ.

జనసముద్రం న్యూస్, మదనపల్లి, 05 ఏప్రిల్ 2025.

స్థానిక హోప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ సెరేమనీ ని స్కూల్ యాజమాన్యం జరిపారు. యూకేజీ మరియు 5 వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ మరియు మెడల్ లను స్కూల్ యాజమాన్యం మరియు ముఖ్య అతిథి అందించారు. స్కూల్ కరెస్పాండెంట్ మాట్లాడుతూ స్టూడెంట్స్ కి కంగ్రాగులేషన్ చెబుతూ ముందు వున్న విద్య జీవితాన్ని ఆడుతూ పడుతూ శ్రద్ధ గా చదువుకొని అటు స్కూల్ కి అటు పేరెంట్స్ కి మంచిపేరు సంపాయించి జీవితం లో పైకి రావాలని అన్నారు. కొందరు విద్యార్థులు మాట్లాడుతూ స్కూల్ లో ని ప్రతిభవంతులైన ఉపాధ్యాయుల వద్ద మేము చాలా నేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. అటు విద్యార్థుల తల్లి తండ్రులు వారి పిల్లలకు సర్టిఫికెట్ మరియు మెడల్స్ ఇచ్చి పిల్లలలో మనో ధైర్యం నింపినందుకు చాలా ఆనందించారు.



## అగ్నికి జీడి మామిడి తోట దగ్నం,బకు లూరుగ్రామం లో?? పెయ్యాల రాజు రైతు ఆవేదన??

అల్లూరి జిల్లా జన సముద్రం న్యూస్ జిల్లా ఇంచార్జి తేది5,,కొయ్యూరు మండలం,బకు లూరు గ్రామమునందు జీడి మామిడి తోట అగ్ని చేత కాలిపోయింది. పంట నష్టం కలిగింది. విషయం తెలుసు కున్న రైతు పరుగులు తీసిన ఫలితం లేదు!!ఈ సంఘటన ద్వారా రైతుకు నిరాశ, ఆవేదన, దుఃఖం తప్ప లాభం లేని పరిస్థితి.ఎవరు ఈ విషయం లో కారకులు తెలియదు. జీడి మామిడి తోటలు చుట్టూ ఉన్న మధ్యలో ఉన్న తోట కాలి పోవటం విడ్డురముగా ఉంది.ఈ నష్టం రైతుకు ఆర్థికంగాచాలా లోటు కలిగించే విషయం సందేహము లేదు కాబట్టిసంబందించిన ,రెవిన్యూమండల అధికారులు, పంచాయతీ, సచివాలయం ఉన్నా సంబధి తసిబ్బంది పట్టించు కొనిఆర్థికంగాసహాయ, సహకారం, రైతు కు అందిచ్చుటకు బాధ్యత వహించించాలని రైతు హృదయ ఆవేదన తెలియ జేస్తున్నాడు. సుమారు సంవత్సరము నకు రెండు లక్ష ల వరకు ఆదాయం వచ్చే తోట అగ్ని చేత కాలిపోవటం వలన ఎంతో ఇబ్బంది పడుతున్నాడు. తోట తప్ప రైతు కు వేరే ఆదాయం లేదు కాబట్టిదృష్టిపెట్టి అధికారులు త్వరగా ప్రభుత్వం నుండి రైతుకు రావలిసిన సహాయం లో తోడ్పా తారని పత్రికా ప్రకటన ద్వారాఅధికారులకు రైతు మనవి చేస్తున్నాడు.పై అధికారులకుత్వరగా నివేదిక అందించి సహకరించగలరు. రైతు యొక్క. ఆశ భావం వ్యక్తం.

# డిండిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 05 : డిండి :-బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి)డిండి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక ఎస్సై పోదాసు రాజు తో పాటు పలువురు నాయకులు,గ్రామ ప్రజలు ఆ మహనీయునికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త,రాజకీయ వేత్త.అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు.కుల వివక్షకు,సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు.సంక్షేమం సమానత్వ సమాజం కోసం చేసిన కృషికి నిదర్శనగా వారి పుట్టినరోజుని సమతా దివాస్ గా జరుపుకుంటామన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ వలసవాదం,సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు.33 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానిగా,ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గౌరవం జగ్జీవన్ రామ్ సొంతం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన దళిత ఐకాన్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పిస్తూ,ఆ మహనీయుని బాటలో నడవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లె శైలేష్,బిజెపి



నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి. కృష్ణ,బాదమోని శ్రీనివాస్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి,మాజీ ఉపసర్పంచ్ పోలం లక్ష్మణ్,ఏంఎ కలీం, సాలయ్య,వంగాల ప్రవీణ్ రెడ్డి,చింటూ,అనీష్,ప్రవీణ్. మల్లేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, నర్సరావుపేట.ది.05-04-2025 శనివారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు అధ్యక్షతన ఈ దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు నరసరావుపేటలోని పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో మొదటిగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించి జోహార్ బాబు, జగ్జీవన్ రామ్ కొనసాగిస్తాం... బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను అంటూ నినాదాలు చేస్తూ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, ముఖ్య అతిథి నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందు బాబు, డిఆర్వో మురళి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, దళిత ప్రజా సంఘాల కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ లోని జాషువా కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటుచేసిన 117వ జయంతి కార్యక్రమాలు జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ ఆరవిందు బాబు, జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ బర్త్ డే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం,దళితుల కోసం పోరాడిన మహానీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని, ఆయన స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం వారి అభ్యుదయం కోసం కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ మురళి, నరసరావుపేట ఆర్డీవో, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎన్ డి ఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత బహుజన కుల ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.05)జనసముద్రం ఘట్కేసర్:-భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్గీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపల్ జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఘట్కేసర్ మున్సిపల్ జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది సుధీర్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 - జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,రాజకీయవేత్త,బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు.అతను బాబూజీగా ప్రసిద్ధుడు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు.ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు.1946లో,అతను జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు.భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు.అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు.మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు,ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడింది.భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం,కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో,ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం.భారత అత్యవసర స్థితి సమయంలో (1975-77) ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ,1977 లో కాంగ్రెస్ని విడిచిపెట్టి, జనతా పార్టీ కూటమిలో చేరాడు.తరువాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు (1977-79).తరువాత 1981లో, అతను భారత జాతీయ కాంగ్రెస్ (జె)ను స్థాపించాడు.అతని మరణం తరువాత,అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి,జీవించి ఉన్న చివరి సభ్యుడు.జగ్జీవన్ రామ్ బీహార్లోని అర్రా సమీపంలోని చంద్వాలో భారతీయ కుల వ్యవస్థలోని చమర్ కులంలో జన్మించాడు. అతనికి అన్నయ్య సంత్ లాల్ ముగ్గురు సోదరీమణులు ఉన్నారు.అతని తండ్రి సోభీ రామ్ బ్రిటిష్ భారతీయ సైన్యం తరుపున పెషావర్ లో నియమించబడ్డాడు,కానీ తర్వాత కొన్ని విభేదాల కారణంగా రాజీనామా చేసి,తన స్వగ్రామం చంద్వాలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి అక్కడ స్థిరపడ్డాడు.అతను శివ నారాయణి వర్గానికి చెందిన మహంత్ అయ్యాడు.చేతిరాతలో బాగా నైపుణ్యం ఉంది.స్థానికంగా పంపిణీ చేయబడిన విభాగం కోసం



అనేక పుస్తకాలను రాసాడు.జగ్జీవన్ జనవరిలో ప్రాథమిక విద్య స్థానిక పాఠశాలలో అభ్యసించాడు.అతని తండ్రి అకాల మరణం తరువాత, జగ్జీవన్,అతని తల్లి వాసంతి దేవికి తీవ్రమైన ఆర్థిక పరిస్థితి ఏర్పడింది.అతను 1920 లో అర్రాలోని అగర్వాల్ మిడిల్ స్కూల్లో చేరాడు.అక్కడ మొదటిసారి బోధనా మాధ్యమం ఆంగ్ల భాష నేర్చుకున్నాడు.1922 లో అర్రా టౌన్ స్కూల్లో చేరాడు.ఇక్కడ అతను మొదటిసారిగా కుల వివక్షను ఎదుర్కొన్నాడు.అయినా అతను నిరాశ చెందలేదు.ఆ పాఠశాలలో తరచుగా ఉదహరించే సంఘటన జరిగింది.పాఠశాలలో రెండు నీటి కుండలు,ఒకటి హిందువులకు,మరొకటి ముస్లింలకు ఉండే సంప్రదాయం ఉంది.జగ్జీవన్ హిందూ కుండ నుండి నీరు తాగాడు.అతను అంటరాని తరగతికి చెందినవాడు కాబట్టి,ఈ విషయం ప్రిన్సిపాల్కు నివేదించారు.ఆ సంఘటన తరువాత ప్రిన్సిపాల్ పాఠశాలలో అంటరానివారి కోసం మూడవ కుండను ఉంచాడు.జగ్జీవన్ ఆ కుండను రెండుసార్లు పగలగొట్టి నిరసన తెలిపాడు. ప్రిన్సిపాల్ మూడవ కుండ పెట్టడాన్ని వ్యతిరేకించాడు.1925 లో జరిగిన ఆ సంఘటనలు జగ్జీవన్ జీవితంలో ఒక మలుపు తిప్పాయి.ఒకసారి మదన్ మోహన్ మాలవ్య ఆ పాఠశాలను సందర్శించాడు.ఆ సమయంలో జగ్జీవన్ స్వాగత ప్రసంగంతో ఆకట్టుకున్నాడు.బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరమని ఆహ్వానించాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్,కొంతం అంజి రెడ్డి గారు, మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ వేముల మమతా గౌడ్,స్థిఫెన్,మాజీ ఆలయ చైర్మన్ చిత్తరి యాదవ్,మాజీ కౌన్సిలర్లు కూతడి రవీందర్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్,వెంకట రమణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,మైనార్టీ అధ్యక్షుడు ఫరూక్,మేకల దాసు,డా.మల్లేష్,డాక్టర్ శ్రీనివాస్,గణేష్ యాదవ్,నర్సింగ్ రావు, సంజీవ్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ నాయకలు బర్ల అనిత,పైల లత నర్సింగ్ రావు,ఖ య్యూమ్, యాకయ్య,శ్రీశైలం,చంద్రమౌళి,రఫీయుదిన్,మాధవ్ రెడ్డి,కడుపొల్ల రాజు,ఫాయుమ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జరిగిన డాక్టర్ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 5.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు స్వాతంత్ర సమరయోధులు, భారత ఉప ప్రధాని, సమసమాజ స్థాపనకై కృషి చేసిన సంఘసంస్కరణ కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## అధికారులను ఆదేశించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 5ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం చింతలపూడి పట్టణంలో కురిసింది. రోడ్లు వెంబడి భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. వెంటనే చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని వెంటనే చక్కదిద్దాలని మున్సిపల్ కమిషనర్, సబ్ ఇన్స్పెక్టర్, ఎలక్ట్రికల్ ఏఈలకు, హాస్పిటల్ డాక్టర్స్ కు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా స్వయంగా దగ్గరుండి ఎమ్మెల్యే పర్యవేక్షించారు. మున్సిపల్ పట్టణంలో విరిగిపడిన వృక్షాలను ఖాళీ చేయించి ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎలక్ట్రికల్ సిబ్బందికి సూచించారు. చింతలపూడి పట్టణంలో మున్సిపల్, ఎలక్ట్రికల్ సిబ్బందికి కూటమి నాయకులు, యువత సహకరించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రత్యేకంగా కోరారు.

# పిల్లలు కాదు చిచ్చర పిడుగులు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 05 : డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి(డిండి) మండల పరిధిలోని నిజాం నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతిలో నలుగురు విద్యార్థులే ఉండగా,ఆ నలుగురు విద్యార్థులు ఇటీవల వెలుబడిన తెలంగాణ గురుకుల ప్రవేశపరీక్ష టిజీ సెట్ ఫలితాల్లో వివిధ రకాల గురుకుల పాఠశాలలో సీట్లు సంపాదించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ నలుగురు విద్యార్థులు,పిల్లలు కాదు చిచ్చర పిడుగులని, కష్టపడి చదువే విద్యార్థులు ఎక్కడున్నా వారి ప్రతిభను వెలికి తీసే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని హర్షం వెలిబుచ్చారు.ప్రభుత్వ బడి మన ఊరిలో ఉండగా ప్రైవేటు బడులెందుకు దండగ అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అమరేందర్,ఉపాధ్యాయుడు రవిలను మరియు ప్రతిభ కనబరచిన బి.చందన,ఎమ్. అక్షయ,కె.వినయ్ కుమార్,బి.సాయి వరుణ్ లకు తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.



# మాచర్ల పట్టణం( నెహ్రూ నగర్) లో జనసేన పార్టీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 05.మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోనీ నెహ్రూ నగర్ నందు శనివారం నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ఆయా పనుల నిమిత్తము వేలాదిమంది మాచర్లకు రాకపోకలు సాగిస్తుంటారు. దీని దృష్టిలో పెట్టుకుని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ, మాచర్ల పట్టణానికి వచ్చి వెళ్లే వారికి వేసవికాలంలో వేడి వల్ల దాహం వేస్తుంది, కనుక వారి దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ఇలాంటి మంచి పనులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు గుండెబోయిన సాంబశివరావు, రుద్రాల రవి, బార్లపూడ మల్లిఖార్జునరావు, ఉప్పుతోళ్ల శ్రీనివాసరావు(ముఠామేస్త్రి), షేక్ అబ్దుల్లా, పులి ప్రసాద్, గాంధీ, తోట సాంబశివరావు, నాగేశ్వరరావు, కూటమి నాయకులు కొప్పుల గోపి మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఆదర్శప్రాయుడు శ్రీరాముడు

## - మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన యనమల మదన్మోహన్



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5

ప్రజలందరికీ ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడని లక్కిరెడ్డిపల్లె టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. పితృ వాక్య పరిపాలకుడు ఏకపత్నివతుడు అన్నదమ్ముల ఆరాధ్య దైవం రాముని చరితం చాలా గొప్పదని, రామబాణం పరాక్రమానికి నిదర్శమన్నారు. రామరాజ్యం త్రిభువన పూజ్యమన్నారు.రామ నామం పరమ పావనమన్నారు. శ్రీరాముడి పాలనలో అయోధ్యానగరం సుభిక్షంగా, సస్యశ్యామలంగా విరాజిల్లిందన్నారు. రాముని ధర్మ ప్రవర్తన ఈ భూమిపై మంచి జీవితానికి,మంచి మనిషిగా ఎలా జీవించవచ్చో అర్థమవుతుందన్నారు. దుష్ట శిక్షణే తన పరమావధిగా, తనకు హితమైన వ్రతంగా, సమతమైన ధర్మంగా శ్రీరాముడు ముందుకు సాగారన్నారు. పితృవాక్య పరిపాలనకు రాముడు నేటికీ ఆదర్శమన్నారు. ప్రతి దంపతులు సీతారాముల్లాగా జీవించగలిగితే ధార్మికతతో పాటు సుఖశాంతులు వర్ధిల్లు తాయన్నారు. రాముని దయవల్ల ప్రజలందరి జీవితాలలో వెలుగులు నిండి , సుఖశాంతులు విరాజిల్లాలని ఆకాంక్షిస్తున్నానని మండల ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.



# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసిన చింతమళ్ళ, దేగల

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, మాచర్ల.

5-4-2025 శనివారం డా" బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణం లో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు భారత మాజీ ప్రధాని డా" బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనల మేరకు చింతమళ్ళ.అదవి రాముడు, దేగల.కమలాకర్‌లకని డా" బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి గౌరవ ప్రధంగా పూల మాల వేయటం జరిగింది.

# కన్నాపురంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , ఏప్రియల్ 05,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి.విద్యాసాగర్, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు ఆ మహనీయునికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ లర్పించి,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొడవర్తి. విద్యాసాగర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు,సంఘసంస్కర్త,రాజకీయ వేత్త.అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు.కుల వివక్షకు,సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు.సంక్షేమం సమానత్వ సమాజం కోసం చేసిన కృషికి నిదర్శనగా వారి పుట్టినరోజుని సమతా దివాస్ గా జరుపుకుంటామన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ వలసవాదం, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు.33 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధానిగా,ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గౌరవం జగ్జీవన్ రామ్ సొంతం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన దళిత ఐకాన్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పిస్తూ,ఆ మహనీయుని బాటలో నడవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం , బిజెపి, జనసేన, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# యువతిని బెదిరించిన వ్యక్తి రిమాండ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.05)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-కాలేజీ విద్యార్థిని వేధిస్తున్న బల్ల సురేష్ అనే వ్యక్తి అరెస్ట్.ఘట్కేసర్ సిఐ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ లోని కాలేజీలో చదువుతు హాస్టల్లో ఉంటున్నటువంటి యువతిని వెంబడిస్తూ ఆ యువతి తన స్నేహితుడితో మాట్లాడు తుండగా వీడియోలు ఫోటోలు తీసి వాటిని సోషల్ మీడియాలో పెడతానని బెదిరించి ఆ అమ్మాయిని అసభ్యం గా ప్రవర్తించి తనతో సెక్సువల్ గా కలవాలని ఫోన్లో మాట్లాడుతూ ఆ యువతిని బెదిరించగా యువతి ఫిర్యాదు చేశారని తెలిపారు.ఈ మేరకు ఘట్కేసర్ పీఎస్ నందు75(2), 78(2), 79, 351(2) బి ఎన్ ఎస్, 11 ఆర్/డబ్ల్యూ 12 ఒక్సో యాక్ట్ సెక్షన్ల ప్రకారం బల్ల సురేష్,తండ్రి నరసింహ,వయస్సు 35 సంవత్సరాలు,వృత్తి డ్రైవర్,నివాసం లింగాపురం ఘనపూర్,ఘట్కేసర్ మండల్ కి చెందినటువంటి వ్యక్తిని ఈరోజు అరెస్ట్ రిమాండ్ కు తరలించామని సిఐ పరుశురాం తెలిపారు.



# పొన్నూరులో ఘనంగా జరిగిన బాబు జగ్జీవన్ రాయ్ 118 జయంతి వేడుకలు.

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 5, పొన్నూరు

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా పొన్నూరులో పట్టణంలోని బాబు జగ్జీవన్ రాయ్ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నూతన, ఈడి గా చెన్న కేశవుల చిరంజీవి, బాధ్యతల స్వీకరణ

జన సముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 5: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నూతన ఈడిగా చెన్నకేశవుల చిరంజీవి, శనివారం రోజు బాధ్యతలు స్వీకరించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ (ఈ %డ% ఎం) కే శ్రీనివాసులు నూతన(ఈడి) చెన్నకేశవుల చిరంజీవి కి పూల మొక్కతో స్వాగతం పలికి శాలువతో సన్మానించారు, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ లోని వివిధ విభాగాల అధికారులు ఉద్యోగులు నూతనంగా బాధ్యత స్వీకరించిన ఈడి చెన్నకేశవులు చిరంజీవి శుభాకాంక్షలు తెలియజేశారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ డి చెన్నకేశవులు చిరంజీవి (ఎన్టిపిసి) లోసుమారు 20 సంవత్సరాలకు పైగా పనిచేసిన అనుభవం కలదని, జార్ఖండ్ రాష్ట్రంలోని (ఎన్టిపిసి), నార్త్ ఖరంపుర లో (ఏజీఎం)(ఓ %డ% ఎం ) గా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో విధులు నిర్వహించారని ప్రస్తుతం జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఈడీగా విధులు నిర్వహించడానికి డిప్యూటేషన్ వచ్చారని తెలిపారు, ఈడి చెన్నకేశవుల మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పనిచేసే ప్రతి అధికారి, ఉద్యోగి ప్లాంట్ కి తమ వంతు సహకారం అందించి దేశంలోనే అత్యుత్తమైన పవర్ ప్లాంట్లలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను నిలపాలని తద్వారా సింగరేణి సంస్థ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు, ఈ కార్యక్రమంలో చీఫ్ (ఓ %డ% ఎం) జి ఎన్ సింగ్, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజీఎం (సివిల్) ప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం (పర్సనల్) ఆజ్మీర తుకారాం, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.05)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి అవుషాపూర్ గ్రామంలో భారత దేశ తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగ్జీవన్ రామ్118వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి హాజరై వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అవుషాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎలుసాని ఐలయ్య యాదవ్,డొంకెని భిక్షపతి గౌడ్,కొలెపెలిమి వీరేశం,ఎలుసాని వీరేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి,నాగరాజు,ప్రవీణ్ మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.05)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు,మండల మరియు వివిధ గ్రామాల బహుజన నాయకులు పాల్గొన్నారు.



# చింతగూడ గ్రామంలో డీలర్ షాపుల సన్న బియ్యం పంపిణీలో భాగంగా కనిపించని డీలర్లు

జనసముద్రం జన్నారం మండలం న్యూస్ రిపోర్టర్

ఏప్రిల్ 5 శనివారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో నేటి నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కనీసం డీలర్ షాపులలో డీలర్లు లేని పరిస్థితి కనిపిస్తుంది గ్రామంలో ఉన్న రెండు డీలర్ షాపులలో ఆదివారికి డీలర్ గా ఉన్నప్పటికీ ఏ ఏ ఒక్క రోజు కూడా షాపులో బియ్యం పంపిణీ చేయకుండా వారి భర్తల చేతుల మీదుగా కొన్ని సంవత్సరాల నుండి వారి యొక్క భర్తలే బియ్యం పంపిణీ చేస్తున్నారు అయినప్పటికీ అధికారులు చూస్తూ రేషన్ షాప్ ల డీలర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నారు కావున ఇప్పటికైనా డీలర్ షాపులలో ఉన్న డీలర్లను తొలగించి కొత్తవారిని అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు లేనియెడల కలెక్టర్ గారి దృష్టికి తక్షణమే తీసుకువెళ్తామని వారు కోరారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్





**-వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాబూజీ**
**-ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.05)
జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలో బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సామాజిక సమానత్వం కోసం,వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు జగ్జీవన్ రామ్ కొనియాడారు.
ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్.ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులతో పాటు బిజెపి నాయకులు చెల్లక శ్రీధర్, మోటె మధుసూదన్,బీజేవైఎం నాయకులు అనిల్ గౌడ్, సురేంద్ర యాదవ్,బూత్ అధ్యక్షులు సుదర్శన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కోసం కృషి చేయాలి
## – బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.05) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్ ఆశయం సాధనకై అందరు కృషి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు గోరకంటి బాలచందర్, మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల



అశోక్,జిల్లా బిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకుడు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జనవరి 6
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ పరిధి తెలంగాణ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఆదిమల్లు రాము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిడిమెట్ల రమేష్ మరియు సభ్యుల ఆహ్వానం మేరకు నర్సాపూర్ క్రాస్ రోడ్డు బాలనగర్ వద్ద శనివారం నాడు జరిగిన బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగ కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహమునకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు .
ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గడ్డం నాగరాజు కిషోర్,బోగాది వెంకటేశ్వరరావు,వేముల మహేష్,జెన్నేసునీల్,పోతుల నరేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు,కళ్యాణ్ నగర్ అధ్యక్షుడు వంగల వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



## చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయిస్తున్న కార్పోరేటర్




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6
కూకట్పల్లి పరిధిలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీ కాలనీ లో ఉన్న శ్రీ చక్ర నిలయం అపార్ట్మెంట్‌మరియు అక్కడ ఉన్న ప్రజలు, ఎండి పోయిన వేప చెట్టు వల్ల సమస్యలు ఉన్నాయని తెలియపర్చగా, తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారితో క్రేన్ తెప్పించి దగ్గర ఉండి కొమ్మలను ట్రిమ్మింగ్ చేయిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, శ్రీ చక్ర నిలయం అపార్ట్మెంట్ మరియు అక్కడ ఉన్న ప్రజలు ఎండి పోయిన వేప చెట్టు వల్ల సమస్యల వల్ల పార్కింగ్ చేసిన బండ్లు కారులు చెడిపోతున్నాయని నాకు తెలియపర్చగా, తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారితో క్రేన్ తెప్పించి దగ్గర ఉండి కొమ్మలను ట్రిమ్మింగ్ చేయిస్తున్నానని చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులుపూర్తిచేస్తామనినార్నెశ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమలక్ష్యంఅని,ప్రజలకుస్వచ్ఛమైన,చక్కటిఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గాతీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్మెన్ కాలి, కాలనీ సభ్యులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.05)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

సకల గుణ సంపన్నుడు.సామాజిక విప్లవకారుడు. అంతరాల వ్యవస్థ మీద ధిక్కారస్వరమెత్తిన ధీరుడు.సాంఘిక దురాచారాల మీద యుద్ధం ప్రకటించిన యోధుడు.స్వేచ్ఛ స్వాతంత్రం కోసం సమరం సాగించిన వీరుడు.అణగారిన హక్కుల గొంతుకై దశ దిశలా వినిపించిన వీరుడు.
అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ మని వారి ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ పిలుపునిచ్చారు.
శనివారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాబు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వజయంతిసందర్భంగా భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది.సందర్భంగా వారు మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం భోజ్ పూర్ జిల్లా చంద్వా గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం



పోరాడుతూనే, మరోవైపు సామాజిక న్యాయం కోసం పోరాడి వివక్షతను జయించిన సామాజిక విప్లవ యోధుడు అని అన్నారు.
1922లోఆరాపట్టణంలోనిస్కూల్లోచదువుతున్నప్పుడు కుండలో నీరు తాగడానికి వెళ్తే ఆధిపత్య కులాల విద్యార్థులు అడ్డుకుని దళితులకు పాఠశాలలో ప్రత్యేక మంచినీటి కుండలు ఏర్పాటు చేయడానికి సహించలేక కుండలన్నింటినీ పగలగొట్టి నిరసన తెలియజేశారని అన్నారు.
దేశానికి సంపూర్ణ స్వాతంత్రం సాధించాలని సామాజిక సమానత్వం నిర్మించాలని ఆయన విద్యార్థిదశలోనే భావించారని 1934 సంవత్సరంలో భారతీయ రవిదాస్ మహాసభ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్,వ్యవసాయ కార్మిక మహాసభలనుస్థాపించి పోరాటాన్ని కొనసాగించారు.
సమతావాది,మానవతావాది,సుపరిపాలనాధ్యక్షులు స్వతంత్యం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగనిసమరం సాగించిన రాజకీయ,సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు.
నాడు సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం,వివక్షతను నిర్మూలించడంలో ఆయన చేసిన కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని భారత ప్రభుత్వం "సమతా దివస్" గా పరిగణించడం జరిగిందన్నారు.వ్యవసాయ,రక్షణ,ఆరోగ్య,రైల్వేశాఖ మంత్రిగా,ఉప ప్రధానిగా బాబు జగజ్జీవన్ రామ్ సేవలు అనిర్వచనీయం అన్నారు.పట్టుదల,ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం డా.బాబు జగ్జీవన్ రామ్.విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయం. అనేక ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి ఉజ్వల తారగా ఎదిగిన మహనీయుడు.దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేని నాటిస్ఫూర్తిని మనము కొనసాగిస్తూ నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని వారు తెలియజేసినారు.

## మనువాదానికి వ్యతిరేకంగా "రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం" నినాదంతో గ్రామ గ్రామాన సభలు,సమావేశాలను జయప్రదం చేయండి
## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.05)
జనసముద్రం న్యూస్ భువనగిరి:

ఈనెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా "రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామనే " నినాదం గ్రామ గ్రామాన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు,సదస్సుల ద్వారా ప్రచారాలను నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.శనివారం రోజున సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినఈపది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం, రాజ్యాంగంలో ఉన్న పౌరుల హక్కులను,మత స్వేచ్ఛను,ప్రజాస్వామ్యాన్ని,లౌకిక తత్వాన్ని,ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి చట్టంలో ఉన్న ముఖ్యమైన వాటిని ఎత్తివేసి మనువాదాన్ని,సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే నీచమైన ఆలోచనలను బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు.ఎంతో చరిత్రగల్లభారతదేశంభిన్నమతాలకు,భిన్నసంస్కృతులకు నిలయంగా ఉన్నదని ఆనాడు మహాత్మ







జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహానుభావులు కులవివక్షకు,అంటరానితనానికి వ్యతిరేకంగా అందరూ సమాన హక్కులను పొందాలని,అందరికీ రాజకీయ,ఆర్థిక,సామాజిక సమానత్వంరావాలనిఅనేకఉద్యమాలు చేశారని, చట్టాలు కూడా తీసుకొచ్చారని,రాజ్యాంగాన్ని రూపొందించారని అలాంటి మహానుభావుల స్ఫూర్తిని వారు తీసుకొచ్చిన చట్టాలను మతోన్మాద మనువాద బిజెపి మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలపైన,వారు తిని తిండిపైన,సంస్కృతి పైన,కల్చరల్ పైన దాడులు నిర్వహిస్తుందని ఆవేదన వెలిబుఇచ్చారు.ఈ విధానాలను గ్రామీణ స్థాయి ప్రజలదాకా తీసుకపోయి వాటిని ఎండగట్టి భారత రాజ్యాంగ స్ఫూర్తిని కిందిదాకా తెలియజేయడానికి మహానుభావుల యొక్క జయంతీల సందర్భంగా వాడవాడనా ఉత్సవాలు నిర్వహించాలని నర్సింహ కోరారు.అనంతరం సిపిఎం భువనగిరి మండల పూర్వపు కార్యదర్శి, ఐలు యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి,అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్ భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండలకార్యదర్శివర్గసభ్యులుఏదునూరిమల్లేశం, అన్నంపట్లకృష్ణ,అశోక్,కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, అబ్దుల్లాపురంవెంకటేష్,కొండపురంయాదగిరి,మధ్య పురంబాల్‌నర్సింహ,కళ్లెంలక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలం లో ఘనం గా బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు

చిరుమామిడి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 5:
జై బాపు, జై భీమ్ జై సంవిదాన్ పాదయాత్ర లో ఇందుర్తి, ఒగులాపూర్ గునుకులపల్లె గ్రామం లో జయంతి వేడుకలు నిర్వహించిన చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ఈరోజు చిగురుమామిడి మండలం లోని ఇందుర్తి , ఒగులపూర్, గునుకులపల్లె ,లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో చిగురుమామిడి మండల ఇంచార్జ్ గడ్డం విలాస్ రెడ్డి గారు, పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఇందుర్తి, ఒగులపూర్, గురుకుల పల్లె గ్రామం లో పాదయాత్ర లో ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి గారు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి నిర్వహించారు.
ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**
కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు
భారతదేశం లో నే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్




మంత్రి గా పని చేశారని
ఇండో పాక్ యుద్ధంలో బాబు జగ్జీవన్ రాయ్ గారు భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని వారు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు
ఈ సందర్భంగా... ఆయన మాట్లాడుతూ.... రాజ్యాగం అనేది.. భారత పౌరులందరి హక్కు అందరినిఒకతాటిపైనడిపించడానికిరూపొందించినది . స్వాతంత్రం కోసం ఆ మహానియుడు గాందీ . పోరాడుతే.... హక్కుల కోసం అంబేద్కర్ పోరాడి ఈ రాజ్యాంగాన్ని నిర్మించారు. అంతే కాకుండా... స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్లె రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుదుబుద్దిన్, బోడిగే పరశురాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందేమేకల పరుశు రాములు ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్ ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఠాగూర్ నరేందర్ సింగ్, జగన్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు వంగర మల్లేశం శ్రీ మూర్తి రమేష్ , పుల్లూరి రాజు, డాక్టర్ రాజశేఖర్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి పూదరి వేణుగోపాల్ గౌడ్,కానవేణి శివకుమార్, ఎలగందుల లక్ష్మణ్, చింతపుల్ల నరేందర్, ఎంరా అనిల్, కూన బాలయ్య , నరాల రాజయ్య, వడియాల సుధాకర్ రెడ్డి,మండల యువజన ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి జిల్లాల రమేష్, రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడు,పోటు మల్లారెడ్డి,బోయినివంశీకృష్ణ,అందే సురేష్,కవ్వంపెల్లి సంజీవ్, కుమార్ యాదవ్,దుబ్బల బిక్షపతి, ఖాతా తిరుపతి, ఠాగూర్ దిలీప్ సింగ్, బోయిని ప్రశాంత్, హరీష్ , యూత్ నాయకులు రాము, రాజు, లక్ష్మణ్, అందే ప్రశాంత్, సతీష్ శ్రీనివాస్ ,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు...

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 117 వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికే పూడి గాంధీ



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 కూకట్ పల్లి నియోజకవర్గంలో స్వాతంత్ర్య సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి , మరియు డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా ,సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డా?? బాబూ జగ్జీవన్ రామ్ గారు గొప్ప దార్శనికుడు అని, ఆయన సేవలు దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని, ఆత్మ విశ్వాసమే ఆయుధం గా దళితుల అభ్యున్నతి కోసం మరియు అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు , అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు , ఆయన జయంతి ని భారతదేశంలోసమానత్వదినోత్సవంగాజరుపుకుంటున్నామని. ఈ తరం ప్రజలకు ఆదర్శప్రాయం ఆయన జీవితం అనిపి ఎ సి చైర్మన్ గాంధీ తెలియజేసారు. అదేవిధంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శవంతులు, నిబద్ధత సచ్చీలత, దళిత జనోద్ధరణ కృషీవలడు, స్వేచ్ఛ సమానత్వం, సామాజిక న్యాయం సౌభ్రాతుత్వం పై దేశ ప్రజలను చైతన్యం చేసి, నిమ్న వర్గాల నుండి ఉన్నత స్థానాలను అధిరోహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ పరిపాలన దక్షత అనుభవాలు, సామాజిక న్యాయం కోసం ఆయన కృషిని గుర్తు చేసుకుంటూ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని. అలాగే చిన్న రాష్ట్రాల ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో చేర్చిన విషయాన్ని గుర్తుచేశారు. మహనీయుల ఆశయాలు నెరవేర్చే విధంగా అలాగే ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని,అదేవిధంగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన జీవిత ఆశయాల సాధన కోసం అందరం పునరకితం అవుదామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు,అభిమానులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత: బాబూ జగ్జీవన్ రావ్!

వనపర్తి ఏప్రిల్ 5 జనసముద్రం:

బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసా ధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబూ జగ్జీవన్ రావ్.

జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. ఏప్రిల్ 5వ తేదీ ఆయన జయంతి. ఒక సామాన్య రైతు కుటుంబం లో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతి దేవి. బీహార్‌లోని షాహా బాద్ ఇప్పుడు భోజ్‌పూర్, జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారు.



బుర్రా కురుమయ్య పుల్గర్ చర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

ఆయనకు అన్నయ్య సంత్ లాల్ తోపాటు ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జగ్జీవన్ రామ్ అర్రా టౌన్ స్కూల్ నుండి మెట్రిక్యు లేషన్ మొదటి విభాగంలో ఉత్తీర్ణుడయ్యాడు.కులఆధారితవివక్షనుఎదుర్కొంటున్నప్పటికీ,జగ్జీవన్‌రామ్‌బనారస్‌హిందూవిశ్వవిద్యాలయంనుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి, తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు.

1936–1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంత రాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భార త-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు.

బ్రిటీష్ పాలనకు వ్యతి రేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనే వారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు.

అలాగే.. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు.

1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినె ట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కర ణలు తీసుకొచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ,అనుబంధ సభ్యునిగా.. 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సీడబ్ల్యూ సీ,ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూని కేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు.

# సమతావాది డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జన్మదిన శుభాకాంక్షలు

ఏప్రిల్ 05 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).

చింతపల్లి మండల పరిధిలో వింజమూరు ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల నాయకులు పోలే యాదయ్య ఆరెకటి మురళి మాదిగ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్యానంతరం జాతీయ నిర్మాణంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ది చెరగని ముద్ర. రాజ్యాంగ ప్రాణదాతల్లో ఒకరు, ఆయన రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని ముఖ్యమైన ఆదర్శాల్లో ఒకటిగా చేర్చేందుకు గట్టిగా కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన ప్రజలు ఆయనను అభిమానంతో బాబూజీ అంటూ పిలిచేవారు. స్వాతంత్రం సిద్ధించాక ప్రజల కాంక్షలకు అనుగుణంగా దేశ నిర్మాణ కార్యాన్ని మొదలుపెట్టాక అభివృద్ధికి సంబంధించి ఆనాడు దేశం ముందు ఎన్నో సవాళ్లు నిలిచాయి. నూతన చర్యలు, దృఢమైన విధానాల రూపకల్పన దేశానికి అవసరమయ్యాయి. ఎప్పటిలాగే జాతి బాబుజీ లోని పార్లమెంటేరియన్ వైపు చూసింది. సున్నితమైన





క్లిష్టమైన సమయంలో దేశముందు ఉన్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయన పలు కీలకమైన మంత్రి పదవులు నిర్వహించాల్సి వచ్చింది. అప్పుడప్పుడే సొంతంగా నడక నేర్చుకుంటున్న దేశంలో ప్రజలు సంక్షోభ సమయాల్లో ప్రభుత్వం నుంచి సహాయం కోసం పథకాల కోసం ఎదురుచూస్తూ ఉండేవారు. అలాంటి క్లిష్ట సమయంలో బాబూజీ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన కార్యదక్ష దీక్షతలకు నాటి రాజనీతిజ్ఞులు సైతం నివ్వెర పోయారు.అంతేకాకుండా మొరార్జీ దేశాయి నేతృత్వంలో ఏర్పడిన జనతా ప్రభుత్వంలో 1979 జనవరి 24 నుండి 1979 జూలై 28 వరకు రక్షణ శాఖా మంత్రి తో పాటు ఉప ప్రధానమంత్రి గా బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పోలే యాదయ్య మాదిగ , ఆరెకంటి మురళి మాదిగ ఏర్పుల పెద్ద రాములు ఏర్పుల మైబు ఏర్పుల నడిపి ఇద్దయ్య మాదిగ ఆరెకంటి పృథ్వీరాజ్ ఏర్పుల అర్జున్ విడుదొడ్డి కృష్ణయ్య నాగిళ్ల రాములు ఏర్పుల సంజీవ ఏర్పుల డావలయ్య తదితరులు పాల్గొన్నారు...

# సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కవిత

## ఎద్దుల గూడెంలో గ్రామ పర్యటన ఘనంగా స్వాగతం బి ఆర్ఎస్ నాయకులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

వలిగొండ మండలం ఏదుళ్ళగూడెం గ్రామ పర్యటనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నందనం గ్రామంలోనీ నూతనంగా నిర్మింపబడిన సీతారామచంద్ర స్వామి ఆలయములో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే

శ్రీ పైళ్ళ శేఖర్ రెడ్డిజిల్లా అధ్యక్షులు కంచల రామకృష్ణారెడ్డి భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు నీలం ఓం ప్రకాష్ గౌడ్ నందనం గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి ప్రభాకర్ ఉపసర్పంచ్ నాగేలి రమేష్ జిల్లా యువజన నాయకులు మట్ట ధనుంజయ గౌడ్ గ్రామ శాఖ





అధ్యక్షులు ములుగు నాగరాజు ముగ్గు భీమయ్య కడమంచి శ్రీశైలం కొత్తపల్లి శ్రీనివాస్ అచ్చ ప్రభాకర్ కొండాపురం శ్రీనివాస్ మట్ట అర్జున్ మధు మరియు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ కవితక్క గారికి స్వాగతం తెలియజేయడం జరిగింది

# నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

## నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



ఏప్రిల్ 05 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా శ్రీరామ నవమిని భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం. అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు.

సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ,సంతోషాలతో శ్రీరామనవమి జరుపుకోవాలని కోరారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 కూకట్ పల్లి నియోజకవర్గంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని బాలానగర్ నరసాపూర్ క్రాస్ రోడ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా యం.ఎల్.ఎ ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, మహిళలు నాయకులు మరియు దళిత సంఘము సభ్యులు పాల్గొన్నారు



# జిల్లా గ్రంథాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా

(ఏప్రిల్.05) జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయలో భువనగిరి నందు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు.ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తి మాట్లాడుతూస్వాతంత్రసమరయోధుడు,సంఘసంస్కర్త,రాజకీయవేత్త బీహార్ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల్లోంచి విచ్చేసినారు.వారిని బాబూజీగా పిలిచేవారని పేర్కొన్నారు పాకిస్తాన్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు.కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన 2010 కాలంలో కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేక అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు ఎప్పుడు గుర్తుండిపోయేలా వారి అంగీకారాన్ని తెలిపినారు.

అంటరాని వారికి సమానత్వం అంకితమైన ఆలిండియా డిప్రెస్ట్ క్రాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించినారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆలీ,పచ్చల కట్టే సోమేశ్వర ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిగల ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వడిచర్ల కృష్ణ,కూర వెంకటేశం,గంగా,మహమ్మద్ జలీల్ మరియు గ్రంథాలయసిబ్బందిజిరాజ్యలక్ష్మి.నీలంశ్రీనివాస్.కావ్య, లక్ష్మమ్మ పాల్గొన్నారు

# ఘనంగా మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జనసముద్రం న్యూస్ ఏప్రిల్5

మహబూబాబాద్ జిల్లా జిల్లా పోలీస్ కార్యాలయంలో భారతదేశ మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి పోలీస్ సిబ్బందితో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈసందర్భంగాఎస్.బిఇన్స్పెక్టర్చంద్రమౌళిమాట్లాడుతూ... సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని అన్నారు.



మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరభవం కలిగిన సమాజానిర్మానం కోసం ప్రయత్నించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ శేఖర్, ఏ ఆర్ ఎస్ ఐ సారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 5 ఏప్రిల్ తేదీ: 5- 4- 2025 రోజున ఫిర్యాది అయిన భూపతి హేమ భర్త సంపత్ కుమార్ వయసు: 47 కులము: వైశ్య గ్రామం: పాత మార్కెట్ జమ్మికుంట అనునామే జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి వచ్చి తన భర్త భూపతి సంపత్ కుమార్ తండ్రి శంకర్ లింగం వయసు: 55 వృత్తి: ఎల్ఐసి ఏజెంట్ గ్రామం: పాత మార్కెట్ జమ్మికుంట అనునతను గత పది సంవత్సరాలుగా ఆర్థిక లావాదేవీలలో ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నాడని కానీ గత సంవత్సరం నుండి ఆర్థిక ఇబ్బందులు బాగా అవడంతో ఇంట్లో చెప్పుకుంటూ బాధపడేవాడని అదే విషయం మనసులో పెట్టుకొని తేదీ: 5- 4- 2025 రోజున ఉదయం 10:30 గంటలకు హుజురాబాద్ లో ఎవరినో కలిసేది ఉంది అని ఇంట్లో చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయినాడు. ఈ విషయమై ఎంతసేపు చూసినా ఇంటికి రాకపోవడంతో ఫిర్యాది ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అని రాగా పి.ఎస్.కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా మాన్ మిస్సింగ్ కేస్ నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. వరంగంటి రవి తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,06,ఏప్రిల్,2025

# కురవి మండల కేంద్రములో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించాలి

**- ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు,పట్ల మధు**
**- ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ కు వినతిపత్రం అందజేత**



మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5
మహాబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు డిమాండ్ చేశారు..
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ కు వినతిపత్రంఅందజేశారు..
అనంతరం వారు మాట్లాడుతూ..
డోర్నకల్ నియోజకవర్గం లోని కురవి ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు కొరవి మండలంలోని చాలా గ్రామాల విద్యార్థులు పై చదువుల నిమిత్తం ఖమ్మం కు వెళ్లవలసిన పరిస్థితి వచ్చింది అని తెలియజేశారు.. అలాగే కొరియర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ కొరవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ నాయకులు మనోజ్ మహేష్ వినోద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.05) జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త,రాజకీయవేత్త,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5
మహబూబాబాద్ జిల్లా సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలదండ వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో బి.సి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రవేశపెట్టిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం,,శ్రీ. భువనగిరి శాసన సభ్యులు శ్రీ. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది...
దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, ప్రజా ప్రభుత్వం... రాష్ట్రంలో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనం అని జిల్లా నాయకులు ఫకీరు కొండల్ రెడ్డి అన్నారు..
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్ర శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు సల్లపొందు, దోనగిరి వేణు,నితిన్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రమహేష్,శ్రీనివాస్,వినయ్,మహేష్,నరసింహ, చిన్న అంజయ్య, జంగయ్య ,మల్లేశం,జహంగీర్, శివ ,రమేష్, వంశీ, అఖిల్, రేషన్‌షాపు డీలర్ మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించిన తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.05)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
స్వాతంత్ర్య సమరయోధుడిగా,సంఘ సంస్కర్తగా,సమతా వాదిగా,తన పాలనదక్షతతో దేశానికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహనికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన పిసిసి డెలిగేగేట్ తంగళ్ళపల్లి రవికుమార్.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ,సీనియర్ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్,ఎస్సీ విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య,బుగ్గ మైసయ్య,కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్,మొగుళ్ళ లక్ష్మయ్య, రమేష్,పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపిల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- ఏప్రిల్ 8న అఖిలభారత నిరసన దినాన్ని పాటిద్దాం**
**- బిళ్ళకంటి సూర్యం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5
మహబూబాబాద్ జిల్లా ఆర్ఎస్ఎస్, బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 8న అఖిలభారత నిరసన దినంలో భాగంగా సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ కేంద్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి
బిల్ల కంటి సూర్యం మాట్లాడుతూ మన దేశంలో కార్మిక వర్గ భద్రత కోసం, మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్లు వారి హక్కుల కోసం ఉద్యమిస్తున్నారు మరోవైపు రైతాంగం MSP కోసం గిట్టుబాటు ధర, చట్టపరమైన హామీ కోసం, రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతున్నారు
సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు భూమిలేని పేదలు, పేద రైతులు పోరాడుతుంటే ఆదివాసీలు అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్ జంగల్ జమీన్ రక్షణ కోసం పోరాడుతున్నారని అన్నారు. సామాజిక వివక్షత అనిచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరైన గౌరవప్రదమైన స్థానం లేక విద్య ఉపాధి సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్నారని అన్నారు
యువత సురక్షితమైన ఉపాధి కోసం ,విద్యార్థులు సార్వత్రిక ఉచిత లౌకిక శాస్త్రీయ విద్య కోసం మహిళలు భద్రత సమానత్వం కోసం అనేక ఆందోళన నిర్వహిస్తున్నారని ఆ క్రమంలోనే మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత ఉపాధి కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని అన్నారు . వారి హక్కుల కోసం పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు అలానే సెప్టెంబర్ 2020 లో మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగుకొత్త కార్మిక చట్టాలను ప్రవేశపెట్టిందన్నారు.
కొత్త కార్మిక చట్టాలతో కార్మికునికి కనీస వేతనం కోసం పోరాడే హక్కు లేకుండా పోతుందని
ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు కోల్పోతాడని ,తన హక్కు కోసం ఉద్యమించే హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్స్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు ,పని గంటలు పెంచే ఆలోచనతోనే ఈ కొత్త చట్టాలు తీసుకువచ్చి మరలా కార్మికుల్ని 12 గంటల పని దినాలు అమలు చేసే విధంగా కొత్త చట్టాలను కార్పొరేట్ శక్తులకోసం తీసుకు వస్తున్నారని అన్నారు, ఆనాడు దేశంలో రైతాంగ సమస్యల కోసం రైతులు ఆ నాడు నల్ల చట్టాలను రద్దు చేయడం కోసం ఢిల్లీ నడిబొడ్డున గర్జిస్తే నరేంద్ర మోడీ మోకరిల్లి ఆ చట్టాలను వెనక్కి తీసుకున్న స్థితి మనకు తెలుసునన్నారు
రాబోయే కాలంలో కార్మిక చట్టాల సవరణలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు
ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్టు విధానాల్ని వ్యతిరేకిస్తూ కార్మిక, రైతాంగ చట్టాలను రక్షణ కోసం ఏప్రిల్ 8న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు రైతులకు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్- మాస్ లైన్ బయ్యారం మండల నాయకులు జక్కుల యాకయ్యబయ్యారం టౌన్ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ గుర్రం పూర్ణ ,జల్లి వెంకన్న ఎస్కే జానీ, గందు గుట్టయ్య- భక్తుల కృష్ణ ప్రభాకర్ రెడ్డి- మేకపోతుల శ్రీను - నారాయణ రెడ్డి రాముడు -రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అటల్ బీహార్ వాజ్పేయి జయంతి చిత్రపటం ఘనంగా నివాళులు

## జిల్లా బిజెపిపార్టీ బలో పేతం చేయాలని కార్యకర్తలు సమావేశం





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గారి అధ్యక్షతన జిల్లా సమావేశం స్థానిక మ్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఇన్చార్జి జయశ్రీ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాన్ యోజన పథకం ద్వారా ప్రజలు ఎవరు పస్తులతో ఉండకూడదు అని కరోనా సమయం నుంచి ఇంకా కొనసాగిస్తూ ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తున్నారు అని దేశంలో నరేంద్ర మోడీ ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి శతజయంతి ఉత్సవాలు మూసి ప్రక్షాళన లాంటి కార్యక్రమాలు ఇంకా జిల్లాలో స్థానిక సమస్యలను పరిష్కరించి కార్యకర్తలు ప్రజల్లో ఉండాలని తద్వారా రాబోయే ఎన్నికలలో మెరుగైన ఫలితాలు పొందుతామని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా పాల్గొన్న వారు మాజీ ఎంపీ బూర నర్సయ్య దాసరి మల్లేశం మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గూడూరు నారాయణ రెడ్డి వేముల అశోక్ చందుపట్ల వెంకటేశ్వర్లు పడమటి జగన్మోహన్ రెడ్డి పట్నం రోజా చందా మహేందర్ సుర్వి శ్రీనివాస్ మాయ దశరథ వైజయంతి ఎన్నాం శివకుమార్ రత్నపురం బలరాం మేడికోటేష్ యాదిరెడ్డి బడుగు జాంగిర్ చంద్రశేఖర్ పట్నం కపిల్ ఆకుతోట రామకృష్ణ చీరిక సురేష్ రెడ్డి నీలం రమేష్ శ్రీశైలం, రాళ్లబండి కృష్ణచారి, మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్ నాగు వినోద్ వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోట కొండూరు మండలంలో జై భీమ్ జై బాబు సంవిధాన్ సమావేశం..

## అంబేద్కర్ జజ్జివన్ రావు విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య..








జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా
నూట కొండూరుమండలంలో జై భీమ్ జై బాబు సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ,ఈ కార్యక్రమ జిల్లా ఇంచార్జి బొజ్జ సంధ్య రెడ్డి హాజరయ్యారు.
ముందుగా అంబేద్కర్ విగ్రహానికి,జగ్జీవన్ రావు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అంబెద్కర్ చౌరస్తా నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు.సమావేశం అనంతరం ప్రతిజ్ఞ చేసారు.ఆ తర్వాత మోట కొండూరు మండలంలో నుతనంగా ఎన్నికైన గ్రామశాఖలనుఎమ్మెల్యేబీర్లఅయిలయ్యసన్మానించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యం గా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.
పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్గారినిపార్లమెంట్సాక్షిగాఅవమానించారనా న్రు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.నేడు పేద బలహీన వర్గాలప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెద్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనల తో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు..
రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగాబలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వంఏసంక్షేమపథకంప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు , ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని,ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.
ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలను ఈ ప్రజా ప్రభుత్వంలో నిర్మించి తీరుతామని అన్నారు. మోటకొండూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు.

## ఎక్సైజ్ భవనం కరీంనగర్ లో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ కు సన్మానం అభినందించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీనివాసరావు

కరీంనగర్(జనసముద్రం న్యూస్):
హైదరాబాద్ రవీంద్ర భారతిలో తారా అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తారా అకాడమీ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో సినిమా హీరో సుమన్ చేతుల మీదగా ప్రముఖ ఐఏఎస్ అధికారి నరహరి చేతుల మీదుగా సినిమా గేయ రచయితలు ప్రణయ్ కుమార్ గంటాడి కృష్ణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు సమక్షంలో కరీంనగర్ పట్టణంకు చెందిన పసుల రవికుమార్ ఎన్నో సామాజిక సేవలు చేస్తూ అనాధలకు అన్న దానాలు చేస్తూ ఎన్నో లఘు చిత్రాలు సమాజానికి ఉపయోగపడే చిత్రాలు నిర్వహిస్తూ కథ మాటలు అందిస్తూ దర్శక నిర్మాత హీరో పలు కళా రంగ సేవలు సామాజిక సేవలు చేస్తున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ వేములవాడలో విధులు నిర్వహిస్తున్న రవికుమార్ కు ఉగాది పురస్కారం జాతీయ సాహిత్య రత్న పురస్కారం అందించిన అనంతరం నిన్న సాయంత్రం శుక్రవారం 6 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు పులి నగేష్ గౌడ్ ఆహ్వానించి



హైదరాబాద్ రవీంద్ర భారతిలో జాతీయ సాహిత్య రత్న అవార్డు పురస్కారం అందుకున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ ను ఆహ్వానించి ఎక్సైజ్ భవనంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు చేతుల మీదగా రవికుమార్ కు జాతీయ సాహిత్య రత్న ఉగాది పురస్కారం అందించారు. వేములవాడ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ చాలువతో సత్కరించారు కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయిబాబా ఆఫీస్ సూపర్డెంట్ సతీష్ ఎడ్ కానిస్టేబుల్ మోసిన్ కానిస్టేబుల్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రవికుమార్ సామాజిక రంగానికి సాహిత్య రంగానికి ఎన్నో సేవలుచేస్తున్న రవికుమార్ సేవలను కొనియాడుతూ అభినందిస్తూ రవికుమార్ ఎక్సైజ్ శాఖకు గర్వకారణం గా నిలిచారు అని అన్నారు వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవలు సాహిత్య సేవలు చేస్తున్న వారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని అని అన్నారు సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయిబాబా రవికుమార్ సేవలు కొనియాడారు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాకారుడుగా పుట్టడం ఒక అదృష్టం అందరికీ సాధ్యం కాదు కొందరికి సాధ్యమని అన్నారు నగేష్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి అన్నదాన కార్యక్రమాలు అనాధలకు పండ్లు విద్యార్థులకు పుస్తకాలు అందిస్తూ కరోనా సమయంలో ఎందరికో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన రవికుమార్ ఎక్సైజ్ శాఖకు గర్వకారణం అన్నారు. రవికుమార్ మాట్లాడుతూ.. ఈరోజున మా అధికారులు నన్ను అభినందిస్తు నేను చేసిన సేవలు కొనియాడుతూ నన్ను అభినందించడం నాకు మరింత బాధ్యత పెంచింది అని అన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా వేడుకలు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 05
జనసముద్ర దినపత్రిక ఉప్పల్ ఇన్చార్జి:-
ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేటి యువతకు స్ఫూర్తి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామంతపూర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బుర్ర మహేందర్ మాట్లాడుతూ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఈ వర్గాల సంక్షేమానికి నిరంతరము పాటుపడిన వ్యక్తి ,మొదటి ఉప ప్రధానమంత్రిగా సేవలను అందించిన వ్యక్తి, వ్యవసాయ, రైల్వే, కార్మిక ,రక్షణ శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప పార్లమెంటేరియన్ అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉన్నదనితెలిపినారు. ప్రధానంగా రక్షణ శాఖ మంత్రిగా 1971లో భారతదేశముతో జరిగిన పాకిస్తాన్ యుద్ధంలో తాను ప్రధాన పాత్రను నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఇతడు సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనకు, నిరంతరము పోరాడి కుల రహిత సమాజాన్ని నిర్మించుటకు నిరంతరము పాటుపడినరని, అతని ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు.





యువత సామాజిక మాధ్యమాలకు లోను కాకుండా లక్ష్యాలను నిర్ణయించుకొని ముందుకు సాగాలని, దేశంలో బాబు జగ్జీవన్ రామ్ వంటి వ్యక్తుల ఆదర్శాలను పాటిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలని అప్పుడే ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపు రావడమే కాకుండా సమసమాజ నిర్మాణం కూడా సాధ్యమవుతుందని తెలిపినారు.
1935లో అంటరానివారి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. ప్రజలతో బాపూజీ గా పిలవబడిన బాబు జగ్జీవన్ రామ్ జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో అతి చిన్న వయస్కుడిగా మంత్రి పదవిని అతిష్టించడమే కాక, 1975లో జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చిన తర్వాతికాలములో జనతా పార్టీలో చేరి ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంఘసంస్కర్తగా అనేక సంస్థలను స్థాపించిన వ్యక్తి సమసమాజ నిర్మాణానికి నిరంతరము కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపినారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు ధీటి మల్లయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు జగదీష్, కేపీ శాంత, లక్ష్మణ్, సురేష్, బిక్షపతి,రవి, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే చైతన్య హై స్కూల్, లక్ష్యం: కరస్పాండెంట్ మట్టదశరథం గౌడ్



వెల్దండ,ఏప్రిల్,06(జనసముద్రం న్యూస్)
పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడమే చైతన్య హై స్కూల్ లక్ష్యమని కరస్పాండెంట్ మట్ట దశరథం గౌడ్ అన్నారు,రాఘయిపల్లి చైతన్య హై స్కూల్ వార్షికోత్సవ మరియు అన్యువల్ డే ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా చిన్నారులుఆధునిక,సాంస్కృతిక, జానపదం నృత్యాలతో అదరగొట్టారు,అనంతరం కరస్పాండెంట్ దశరథం గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థుల కోసం తీసుకుని నిర్ణయాలను, అనుభవాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని,తల్లిదండ్రుల సహకారం,నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం కృషితో పిల్లలకు మంచి నడవడిక, విలువలను నేర్పించవచ్చానా అన్నారు,పాఠశాల పురోగతికి తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని రాష్ట్ర,జిల్లా, మండల స్థాయిలో తిరుగులేని 10 ఫలితాలలో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు,తల్లిదండ్రులుగా పిల్లల పట్ల శ్రద్ధ, ప్రేమ బాధ్యతతో వివరించడం చాలా అవసరమని అన్నారు, ఈ కార్యక్రమంలో హెడమాస్టర్ భీమమ్మ, మల్లేష్, కృష్ణయ్య, లింగం,సీమ, శామి, ప్రవళిక ,లలిత, గీత,తదితరులు పాల్గొన్నారు

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

జనసముద్రం న్యూస్, భీమారం ఏప్రిల్ 5:
భీమారం మండల కేంద్రంలోని ఆవడం చౌరస్తాలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తీసుకువచ్చి డంప్ చేస్తున్న టిఎస్19టిఎ 0634 ట్రాక్టర్ ను గుర్తించి విచారించగా, ఎటువంటి అనుమతి పత్రాలు లేవని తెలియడంతో అదుపులోకి తీసుకొని డ్రైవరు ను విచారించగా బైరినేనీ మనోజ్ కుమార్ తండ్రి లక్ష్మణ్,గ్రామం భీమారం, ట్రాక్టర్ ఓనర్ పేరు తెలుసుకొనగా మంత్రి సత్యం తండ్రి రాజం,అవడం ఎక్స్ రోడ్డు అని తెలిసి నిందితులపై కేసు నమోదు చేశామని భీమారం ఎస్ఐ కె.శ్వేత తెలియజేశారు.



## డా. బాబు జాగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5
మహబూబాబాద్ జిల్లా సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం జీవితాన్ని దారపోసిన పోరాట యోధుడు,డా. బాబు జాగ్జీవన్ రామ్. మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత. సామజిక వేత్త, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి,మహబూబాబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు. ముంజాల రాజేందర్ గౌడ్
మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో డా. బాబు జాగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం లో బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ కొడుపుగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిధి గా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొని పూల మాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది.
ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ
బాబు జాగ్జీవన్ రామ్ తొలి తరం దళిత నేత, సమతా వాది, సంఘ సంస్కర్త, హరిత విప్లవానికి సహకారం చేసిన పాలనా దక్షుడు,భారత మాజీ ఉప ప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ అని అన్నారు.
ఈ కార్యక్రమం లో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా బాద్యులు రమణబోయినా వీరన్న, లింగాల వీరబాద్రం గౌడ్,దండెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామ నవమి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర వారి కళ్యాణ మహెూత్సవాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రేపు జరగనున్న శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఈ రాములవారి కళ్యాణం చూడనీకి వచ్చే ఆశేజననికి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని సీతా రామచంద్ర వారి కళ్యాణ మహెూత్సవం కలిగించడానికి అధిక సంఖ్యలో భక్తులు చేస్తారు కావున వారికి అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5
మహబూబబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలోశ్రీ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులుఅర్పించారు.
ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేరుగు రమేష్,ఆకోజు అరుణ్ కుమార్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, పెద్దవంగరమండలప్రధానకార్యదర్శికోడూరు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు చెన్నోజు కళ్యాణ్, రంజిత్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన డిఈ వెంకటేశ్వర్లు



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
యాదాద్రి భువనగిరి జిల్లా లో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 జయంతి ఉత్సవాలు భాగంగా శ్రీ సంఘం వెంకటేశ్వర్లు డి ఈ ఈ,ఓ పి ,బి జి ఆర్ గారి ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. సంఘం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సాధన కోసం పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా ప్రెసిడెంట్ . ఎం ఆర్ రవీందర్ మాట్లాడుతూ మనుషులందరూ సమానమని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు శ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ బోట్ల రాజేశ్వర్ , భువనగిరి పట్టణ కేఈ సాయి కృష్ణ డివిజన్ నాయకులు మరియు విద్యుత్ ఉద్యోగస్తులు పాల్గొని విజయ పంతం చేయడం జరిగింది.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## భారతదేశ స్వతంత్ర సమరయోధులు, సమతవాది,జయంతి అంబేద్కర్ సంఘం, ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 5:
మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళి నాయక్, ప్రభుత్వ విప్ రాంచంద్రనాయక్, దళిత రత్న కామ సంజీవ రావు, లు మాట్లాడుతు....
దళిత వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త ,భారతదేశ దళిత మొదటి మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.భారత జాతి కోసం తన జీవితం మొత్తం త్యాగం చేసిన ఘనత ఆయినది. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉండి అనేక పదువులు అనుభవించి పేదలు దళితుల హక్కుల కోసం పోరాడిన ఘనత తనదే అని కొనియాడారు
ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి సుధాకర్ ఏబిఎఫ్ఎస్ రాష్ట్ర



అధ్యక్షులు, దర్శనం రామకృష్ణ, న్యాయవాది, పొన్నాల యుగేందర్ఎస్సీఎస్టీబీసీవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, బోడ లక్ష్మణ్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుమందులరఘుసామాజికదళితఉద్యమకారుడు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### - నివాళులర్పించిన పొట్టోల శ్యామ్ గౌడ్,సురకంటి సత్తిరెడ్డి,గడ్డం బాలకృష్ణ గౌడ్







యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.05)
జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి,సమసమాజ స్థాపనకు జీవిత కాలం శ్రమించినమహనీయుడుజగ్జీవన్‌రామ్అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివ కుమార్,రాములు నాయక్, పల్లా భాస్కర్‌రెడ్డి, కిరణ్, మహిపాల్, ఐలయ్య, వెంకటేష్, తుర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## వర్షాకాలానికి ముందస్తు చర్యలలో భాగంగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.05) జనసముద్రం న్యూస్
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో వర్షాకాలం సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,మున్సిపల్ అధికారులు అన్ని అభివృద్ధి పనులను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధికారులను ఆదేశించారు.ఈ మేరకు ఆయన మున్సిపల్ అధికారులతో సమావేశమై,కాలనీల్లోని ప్రస్తుత పరిస్థితులపై వివరంగా చర్చించారు.ప్రతి ఏడాది వర్షాకాలంలో నాళాలు పొంగిపొర్లడం,రోడ్లు జలమయమవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.
**నాళాల శుభ్రత:**అన్ని నాళాలను శుభ్రం చేసి,వరదనీరు నిల్చే పరిస్థితులు రాకుండా చూడాలి.
**రోడ్ల మరమ్మత్తులు:**తడిసి ముద్దవుతున్న రహదారులను తక్షణమే మరమ్మత్తు చేసి,వర్షాకాలానికి ముందు ప్రజలకు నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించాలి.డ్రైనేజ్ వ్యవస్థ:నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి.హైటెన్షన్ రోడ్ పనులు:అత్యంత అవసరమైన హైటెన్షన్ రోడ్ పనులను కూడా వర్షాకాలానికిముందుగా పూర్తిచేయాలి.
హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు కూడా ముందస్తు జాగ్రత్తగా రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లీకేజీలు కాకుండా మంచి నీరు కూడా వృధా కాకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలి.తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఇది కేవలం అధికారుల బాధ్యతే కాదు.ప్రజాప్రతినిధిగా నేను కూడా ప్రతి పనిని పర్యవేక్షిస్తాను.ప్రజల బాగోగులు మా ప్రథమ కర్తవ్యం,అని పేర్కొన్నారు.ప్రజలు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి

**- పీపుల్స్ పల్స్ సర్వేలో దళిత ఎమ్మెల్యేల పనితీరులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రాష్ట్రంలోనే 2వ స్థానం**
**- హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
పీపుల్స్ పల్స్ సర్వేలో దళిత ఎమ్మెల్యేల పనితీరులో రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలవడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వ్యక్తిగతంగా ఆయనకి కోలుకోలేని ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో కుటుంబంకన్నా నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దే మొదటి ప్రాధాన్యత అంశంగా భావించి నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారన్నారు. తన దుఃఖాన్ని గుండెల్లోనే దిగమింగుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో జెట్ స్పీడ్ తో తీసుకెళ్తూ, ఎందరో అభాగ్యుల కంటనీరు తుడుచుకుంటూ ఇంటి పెద్ద కొడుకులా ఓదార్పు అందిస్తున్న మనసున్న నాయకుడన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.




## ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి విగ్రహం ఘనంగా నివాళులు



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమతా వాదిగా, తన పాలనదక్షత తో దేశానికి విశేష సేవలు అందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహనికి పూలమాల వేసి ఆ మహనీయుడికి మా ఘన నివాళులు. అర్పించిన పిసిసి డెలిగేగేట్ తంగళ్ళపల్లి రవికుమార్. శివధన రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ హిరేకర్ శ్రీనివాస్ టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ, సీనియర్ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్ ఎస్సీ విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్, మొగుళ్ళ లక్ష్మయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి తో మాజీ మంత్రి వనమా భేటీ





జనసముద్రం ఏప్రియల్ 5
బ్యూరో చీప్ ఉమ్మడి ఖమ్మం జిల్లా .
బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు
అనంతరం ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరుగు బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేల తో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ ఈ సమావేశంలో మాజీ మంత్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.
ఈనెల 27వ తేదీ వరంగల్లు లో జరగనున్న బిఆర్ఎస్ మహాసభ జయప్రదం చేయటం గురించి ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో శ్రీ కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది.

## జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు ఘనంగా సన్మానించిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ బాబుజగ్జీవన్ రావ్ విగ్రహానికి ఘనంగా నివాళులు..






జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దేశ ఉప ప్రధాని గొప్ప సంఘసంస్కర్త శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారు నిర్వహించిన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించి ఈసందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు మహాత్మా జ్యోతిబా పూలే , బాబా సాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ కన్న కలలు వారి ఆశయాలను చూత తప్పకుండా జిల్లా కలెక్టర్ అనునిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల చెందిన ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తూ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వాళ్లకు కావాల్సిన మౌలిక వసతులు ప్రభుత్వ పరంగా అందిస్తున్న ఆహారం పట్ల మెనూ ప్రకారం పెట్టిపిస్తూ స్టడీ మెటీరియల్ అందిస్తూ విద్యార్థిని విద్యార్థులకు అనేక విధాలుగా ప్రోత్సాహాలు అందిస్తున్నందుకువారినిప్రత్యేకంగాఅభినందించడం జరిగింది ముఖ్యంగా పేదలు అనారోగ్యాలకు ప్రవేట్ ఆసుపత్రులలోకి వెళ్లి వైద్యం చేసుకోలేని నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించడం కోసం జిల్లా కలెక్టర్ గారు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులు సందర్శిస్తూ పేద ప్రజలకు అందిస్తున్న వైద్యం పట్ల పరిశీలిస్తూ ప్రభుత్వ పరంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పేద రోగులకు కావలసిన మెడికల్ టెస్టులను కూడా చేపిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీ స్త్రీలకు డెలివేలు చేపించుకునే విధంగా ఎంతో ద్రోధ పడుతున్నాడని ప్రమోద్ కుమార్ జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు గారిని బాబు జగ్జీవన్ రామ్ గారు జయంతి వేడుకలలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## లబ్దిదారులకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ను ప్రారంభించి పంపిణీ చేసిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి మాల్ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్





ఏప్రిల్5(జనసముద్రంన్యూస్ చింతపల్లి )
చింతపల్లి మండలం,తీదేడు(వెంకటంపేట) గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం తీదేడు గ్రామంలో ఉన్న రెండు రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేసి లబ్దిదారులకు అందజేసిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్ ఈసందర్భంగా తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశం లో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ లేదు కానీ మన తెలంగాణా రాష్ట్రంలో మాత్రమే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల బాధను అర్థం చేసుకొని ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం కార్యక్రమంను ప్రారంభించినారు.సన్నబియ్యం పేదలకు వరం.పెద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం సన్న బియ్య భోజనం మూడు పుటలు తినాలని తెలిపారు.దేవరకొండ ఎమ్మెల్యే నెనవత్ బాలు నాయక్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కు తీదేడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఇక నుండి ప్రతి నెల సన్నబియ్యం ఇస్తారు కాబట్టి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం చేపటినటువంటి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రావు వెంకటనసింహ రావు, కొరివియాదగిరి,,ధరణిపతిరమణ రావు,సోనాగంటి గోవర్ధనా చారి, గ్రామ శాఖ అధ్యక్షులు శివర్లశంకర్ యాదవ్,యూత్కాంగ్రెస్ఉపాధ్యక్షులుచింతకుంట్ల రాకేష్,సందేలక్ష్మయ్య,సందేకిరణ్,మల్లిగారియాద య్య,గునమోని శ్రీనివాస్, దాసరి ముత్తయ్య,పల్లెటి నర్సింహ,కాయితి శ్రీనివాస్ రెడ్డి, సోనాగంటి కృష్ణామా చారి,డీలర్లు:బొడ్డు యాదగిరి,ముద్దం వెంకటయ్య,సందే యేసు,సందే బిక్షం,పల్లగుట్ట రాములు,బొడ్డుతిరుపతి,బొడ్డులాలయ్య, వెంకటయ్య,శివర్లశ్రీను,సందేవెంకట్,గ్రామమహిళ లు, ప్రజలు,నాయకులుతదితరులుపాల్గొన్నారు.



## స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఏప్రిల్.05) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:
భారత స్వాతంత్ర సమర యోధుడు,భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి కార్యక్రమం శనివారం రోజున ఘట్కేసర్ మున్సిపల్,ఘనపురంగ్రామ పరిధిలోని లింగాపురం గ్రామ నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో లింగాపురం గ్రామం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ,ఘట్కేసర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతు బాబు జగ్జీవన్ రామ్ గారు ప్రముఖ సంఘ సంస్కర్త గా వెనుక బడిన వర్గాల నుండి వచ్చి అంటరాని వారి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించారు.
మరియు భారతదేశంలో హరిత విప్లవం,భారత దేశ వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో కేంద్ర వ్యవసాయమంత్రిగా1974లొ కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటలొ కీలక పాత్ర





పోషించారని,భారత పార్లమెంట్ లొ నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించి ఉపప్రధానిగా వ్యవహరించారాని,జవహర్ లాల్ నెహ్రూతాత్కాలికప్రభుత్వంలోఅతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారని,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.వారి ఆలోచన అనుసారం సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచిన మహానుభావుడుబాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు నానావత్ రూప్ సింగ్ నాయక్,వేముల మమత గౌడ్,మాజీ ఉప సర్పంచ్ వేముల పరమేష్ గౌడ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,ఘనపురం కాంగ్రెస్ పార్టీ గ్రామం కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్జకుంట నర్సింహా,కోరుబోతు నాగరాజు ముదిరాజ్,మేడ్చల్ నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బర్ల అనిత,ఘట్కేసర్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పైళ్ల లత జంగారెడ్డి,
నాయకులు గోద గణేష్ యాదవ్, పెరుమాండ్ల దేవయ్య,మానేపల్లి ప్రభుదాస్, జంగ శ్రీను,గడ్డం శ్రీనివాస్,బావండ్లపల్లిసదానందం,బర్ల రమేష్, జలగం యాదగిరి,మందుల రాజు,గుగ్గిళ్ల చంద్ర రెడ్డి,నవ చైతన్య యువజన సంఘం సభ్యులు గుర్జకుంట సచిన్,గడ్డం ప్రవీణ్, పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

- బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి
- కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి
- ఎస్సీ సబ్ ప్లాను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి నియోజకవర్గంలో గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా మండలంలోని మధురానగర్ నుండి గంగాధర మండలకేంద్రం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గంగాధర మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహెూన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని సమసమాజ నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ యువత భాగస్వాములు కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని, ఎస్సీ సబ్ ప్లాన్ను అమలు చేసి గ్రామాల్లో దళిత కాలనీలను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గత పదేండ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు.
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వెలిచాల తిర్మల్ రావు, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి, రోమల రమేష్ దోమకొండ మల్లయ్య, ద్యావ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, గంగాధర శంకర్, లింగాల దుర్గయ్య, ద్యావ సంజీవ్, గంగాధర శ్రీకాంత్, గంగాధర రమేష్, చిలుముల రాజయ్య, గంగాధర రఘు, శనిగరపు నరేష్, తాళ్ళ శ్రీనివాస్, తాళ్ళ స్వామి, తాళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తినాలి లేకున్నా కాసిన్నీ మెతుకులు నోట్లో కుక్కుకోవాలి సగం కడుపుతోనే కాలం వెల్లధీయాలి ఇది గతంలో పేదోడి దుస్థితి

ఏప్రిల్.05) జనసముద్రం న్యూస్
నేడురాష్ట్రంలో ఉన్న ధనిక, పేద అనే తేడాలేకుండా అందరికీ కంచాల్లో ఇక సన్న బియ్యమే ఉండేలా.. ఇందిరమ్మ రాజ్యంలో సన్న బియ్యం పంపిణీ పథకంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన సీఎం రేవంత్ రెడ్డి ...
ప్రజాపాలనలో తెలంగాణలోని పేదవాడు కడుపు నింపుకోవటమే కాదు.. సంపన్నులు తినే బియ్యం పేదోడు తింటున్నాడు అంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం....
పర్వతగిరి మండల పరిధిలోనే రావూరు గ్రామంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర రావూరు గ్రామంలో ముగించుకొని గ్రామంలోని సన్న బియ్యం




లబ్ధిదారు బండి లావణ్య – రమేష్ ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో వడ్డించిన అన్నం సోదరి లావణ్య కుటుంబ సభ్యులు మరియు జిల్లా



అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మరియు నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram